ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 149

శుక్రవారం 29 నవంబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## బుమ్రాను ఊరిస్తోన్న వరల్డ్ రికార్డ్



7 లో..

## ఫుడ్‌పాయిజన్‌పై సర్కారు సీరియస్

### ఫుడ్‌పాయిజన్‌పై టాస్క్‌ఫోర్స్
### పదేపదే చెబుతున్నా నిర్లక్ష్యమెందుకు?



- బాధ్యులను గుర్తించి తొలగిస్తాం
- భయాందోళనలు సృష్టించేవారిపై చర్యలు
- పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు
- ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేస్తే ఊరుకోం
- హాస్టళ్లను తనిఖీ చేయండి.. నివేదిక ఇవ్వండి
- జిల్లాల కలెక్టర్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళ్లు, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి

మిగతా 2 లో



## మీ పద్ధతి బాగాలేదు

- ప్రతిపక్ష నేతలపై రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ఆగ్రహం

02



## సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం

- బయటకు పరుగులు తీసిన కార్మికులు
- దాదాపు రూ.100 కోట్లకుపైగా నష్టం

02



## ప్రధాని మోదీ హత్యకు ప్లాన్

- ఆయుధాలు సిద్ధంగా ఉన్నాయని కాల్!
- దర్యాప్తు పోలీసుల అదుపులో ఓ మహిళ

**న్యూఢిల్లీ, రోమింగ్ న్యూస్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హత్య బెదిరింపులు వచ్చాయి. ఓ మహిళ ముంబై పోలీసులకు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొంది. గురువారం ఉదయం ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఫోన్‌కాల్‌ను ట్రేస్ చేయగా.. 34 ఏళ్ల మహిళ ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన మహిళను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సదరు మహిళ మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులు భావిస్తున్నారు.

## దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు

- ప్రశాంత్‌విహార్ ప్రాంతంలో ఘటన
- పోలీసులకు సమాచారం ఇచ్చిన స్థానికులు
- ప్రమాద స్థలిలో తెల్లటి పొడి పదార్థం
- ఘటనపై దర్యాప్తు చేస్తున్న పోలీసులు

02

## రుణమాఫీ పేరుతో పంగనామాలు

### రైతు భరోసాకు ఎగనామం



05

- పంటల కొనుగోళ్లకు శఠగోపం
- ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగవేత
- దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించిన ప్రభుత్వం
- రామన్నపేటను రావణకాష్టం చేసింది
- లగచర్ల రైతులను జైలుపాలు చేసింది
- రైతులకు ఏమీ చేసిందని పండుగ?
- కాంగ్రెస్ రైతు పండుగపై కేటీఆర్ ఫైర్

*రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని బీఆర్ఎస్ లబోదిబోమంటుం టే.. కాంగ్రెస్ మాత్రం రైతు పండుగను 3 రోజులు చేసేం దుకు భారీ ప్లాన్ వేసింది. లక్షల మంది రైతుల్ని మహబూబ్ నగర్ జిల్లాకి తరలించబోతోంది. ఇదే బీఆర్ఎస్‌కి నచ్చట్లే దు. రైతులకు కాంగ్రెస్ సర్కార్ ఏమీ చెయ్యకపోగా, రైతు పండుగ చెయ్యడమేంటని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ ప్రశ్నిస్తున్నారు.*





### పార్టీ మార్పుపై ఎలాంటి
## ఆదేశాలు ఇవ్వలేం

- తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** పార్టీలు మారిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ నిర్ణయాల్లో జోక్యం చేసుకోకుండా, తీర్మానాల్లో ఓటు వేయకుండా ఆదేశించాలని తన పిటిషన్ లో పాల్ కోరారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు పార్టీలు మారితే ప్రజల్లో

మిగతా 2 లో

### మరో 3 లక్షల మందికి
## త్వరలో రుణమాఫీ

- ఈ నెల 30న ఖాతాల్లోకి డబ్బులు
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** రుణమాఫీ కాని వారిని డబ్బులు జమ చేయటంపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. బుధవారం షాద్ నగర్ లో మాట్లాడిన ఆయన పలు కారణాలతో రుణమాఫీ జరగని 3 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీన మహబూబ్‌నగర్‌లో జరగనున్న రైతుపండగ సందర్భంగా డబ్బులు జమ చేస్తామని ప్రకటన చేశారు.

మిగతా 2 లో



## పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు



- ఇంటర్నల్ మార్కులు పూర్తిగా రద్దు
- ఇక 100 మార్కుల విధానం ఎగ్జామ్
- 2024-25 విద్యా సంవత్సరం నుంచే..
- విద్యాశాఖ ఉత్తర్వులు

02





### యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాలు విడుదల

- మొదటి స్థానంలో నిలిచిన రోహిత్ ధోండ్గే
- రెండు, మూడు స్థానాల్లో హర్షిత్, లక్ష్మీకాంత్

02

### కేటీఆర్.. దిలావర్‌పూర్‌కు రండి
## అక్కడే తేలుద్దాం



- ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారు?
- ఆ కంపెనీ డైరెక్టర్‌గా తలసాని సాయి
- తప్పులు చేసి, మమ్ములను బద్నాం చేస్తారా?
- చర్చకు వస్తారా? అని మంత్రి సీతక్క సవాల్

### దివ్యాంగులకు త్వరలోనే రూ.6,000 పింఛన్

- బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ భర్తీ చేస్తాం
- దివ్యాంగుల సం క్షేమ శాఖల మంత్రి సీతక్క

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
29 నవంబర్
2024





# దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు



**న్యూఢిల్లీ, నవంబర్ 28 :** దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ప్రశాంత్ విహార్ ప్రాంతంలోని పీవీఆర్ మల్టీప్లెక్స్ సమీపంలో గల ఓ స్వీట్ షాప్‌లో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. పేలుడు ధాటికి చుట్టుపక్కల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గురువారం ఉదయం 11:48 గంటల సమయంలో స్వీట్ షాప్ వద్ద పేలుడు సంభవించినట్లు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందింది. సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ఈ మేరకు ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ప్రమాద స్థలిలో తెల్లటి పొడి లాంటి పదార్థం దొరికినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# ఎంపీగా ప్రియాంక ప్రమాణస్వీకారం



**ముంబై, నవంబర్ 28 :** కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వయనాడ్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ప్రియాంక తన తల్లి, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ, సోదరుడు, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి పార్లమెంట్‌కు చేరుకున్నారు. లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణం చేయించారు. పోడియం వద్దకు వెళ్లిన ప్రియాంక.. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు. తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టిన ప్రియాంక.. చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సోనియా, రాహుల్‌తోపాటు.. ప్రియాంక పిల్లలు రైహాన్ వాద్రా, మిరయా వాద్రా కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన తల్లికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు.

# మీ పద్ధతి అస్సలు బాగాలేదు

**న్యూఢిల్లీ, నవంబర్ 28 :** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమై నేటికి మూడు రోజులైంది. మూడు రోజుల నుంచి ఉభయసభలను అమెరికాలో అదానీ సంస్థపై కేసుల అంశం కుదిపేస్తుంది. అదానీ సంస్థపై కేసుల గురించి చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. దాంతో సభలు వాయిదాపడుతూ వస్తున్నాయి. గురువారం ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఉభయసభలు రేపటికి వాయిదాపడ్డాయి. ఈ క్రమంలో పెద్దల సభను రేపటికి వాయిదా వేసే ముందు రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ప్రతిపక్ష సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఛాంబర్ కేవలం చర్చలకు వేదిక కాదని, అంతకంటే ఎక్కువని, సభ ప్రతిష్ఠను దిగజార్చే చర్యలకు పూనుకోవద్దని ధన్‌కర్ మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంపై చర్చలు జరగాలని అన్నారు. పార్లమెంటరీ వివాదం ప్రజాస్వామ్యాన్ని బలహీనం చేస్తుందని అసహనం వ్యక్తం చేశారు.

# ఉభయ సభలు నేటికి వాయిదా

**న్యూఢిల్లీ, నవంబర్ 28 :** పార్లమెంట్ ఉభయసభల్లో వరుసగా మూడో రోజు కూడా రభస కొనసాగింది. అమెరికాలో అదానీ సంస్థపై కేసుకు సంబంధించి చర్చ చేపట్టాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో ఉభయసభల్లో గందరగోళం నెలకొంది. దాంతో ముందుగా ఉభయసభలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభలు పునఃప్రారంభమైన తర్వాత కూడా ఉభయసభల్లో సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో సభలు రెండు రేపటికి వాయిదాపడ్డాయి. గురువారం ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారాలు చేశారు. వాయనాడ్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంకాగాంధీ వాద్రా, నాందేడ్ ఎంపీగా రవీంద్ర వసంత్‌రావు చవాన్ ప్రమాణం చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వారి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆ తర్వాత ప్రతిపక్షాలు అదానీ అంశంపై చర్చకు పట్టబట్టడంతో రేపటికి వాయిదా వేశారు. రాజ్యసభలో కూడా అదే పరిస్థితి నెలకొనడంతో రేపటికి వాయిదా పడింది.

# సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం

**సంగారెడ్డి, నవంబర్ 28 :** సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జిల్లాలోని జిన్నారం మండలం కాజీపల్లి పారిశ్రామికవాడలోని అరోరా లైఫ్‌సైన్స్ పరిశ్రమలో గురువారం ఉదయం మంటలు చెలరేగాయి. ఎంబీ–2 బ్లాక్‌లోని రియాక్టర్లలో సాల్వెంట్ మిక్సింగ్ జరుగుతుండగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో కార్మికులు భయంతో బయటకు పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అందుపులోకి తీసుకొచ్చారు. రియాక్టర్ పేలుడుతో ఇండస్ట్రియల్ పార్కు ఒక్కసారిగా ఉలిక్కిపడింది. హైదరాబాద్ జీడిమెట్ల ఎస్ఎస్‌వీ ఫ్యాబ్ ఇండస్ట్రీస్ పాలిథిన్ సంచుల తయారీ కంపెనీలో మంగళవారం భారీ ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. పరిశ్రమలో చెలరేగిన మంటలను అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి అర్ధరాత్రి వరకు అదుపులోకి తీసుకువచ్చారు. కంపెనీలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మంటలు చెలరేగాయి. భవనంలోని మూడో అంతస్తులో మంటలు చేరగా.. క్రమంగా ఒకటో అంతస్తు వరకు మంటలు అంటుకున్నాయి. ఆ తర్వాత భవనం మొత్తం మంటలు చెలరేగాయి. మంటల సమయంలో ఫ్యాక్టరీలోని కెమికల్ డ్రమ్ములు పెద్ద ఎత్తున నిల్వ ఉన్నట్లు సమాచారం. ఈ సమయంలో ఆ డమ్ములన్నీ పేలడంతో మంటలు మరింత చెలరేగాయి. ఫలితంగా మంటలను ఆర్పివేయడం అగ్నిమాపక సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది. భారీగా చెలరేగిన మంటలతో ఆ ప్రాంతమంతా భారీగా పొగ కమ్మేసింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు సంఘటనా స్థలానికి నగరంలోని పలుచోట్ల నుంచి ఏడు ఫైరింజన్లను తరలించారు. అలాగే, వాటర్ బోర్డుతో పాటు ప్రైవేటు ట్యాంకర్లతో నీటిని తరలించారు. ఒక దశలో మంటలు వంద మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడ్డాయి. దాంతో పాటు 200 మీటర్ల వరకు వేడిసెగలు వచ్చాయి. రసాయన డ్రమ్ముల పేలుడుతో మంటలు భారీగా ఎగిసిపడగా.. మంటలను అదుపులోకి తేవడం అగ్నిమాపక సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది. మంటల ధాటికి భవనం గోడలు బీటలు వారి కూలిపోయింది. ప్రమాదంలో దాదాపు రూ.100కోట్లకుపైగా నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. ప్రమాదం జరిగిన సమయంలో కంపెనీలు వంద మందికిపైగా కార్మికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం నేపథ్యంలో కార్మికులంతా బయటకు వెళ్లిపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయ్యింది.

# ఫుడ్‌పాయిజన్‌పై సర్కారు సీరియస్

మొదటి పేజీ తరువాయి

పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఫుడ్‌పాయిజన్‌పై టాస్క్‌ఫోర్స్

హైదరాబాద్, నవంబర్ 28 (ఆర్ఎన్ఎ): రాష్ట్రంలోని గురుకులాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. బీఆర్ఎస్ పోరాటానికి తలొగ్గిన రేవంత్ సర్కార్.. ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించి కారణాలను తేల్చేందుకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. టాస్క్‌ఫోర్స్ కమిటీలో ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారి ఉండనున్నారు. వీళ్లు గురుకులాలు, హాస్టళ్లు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లోని ఆహార భద్రతను పర్యవేక్షించనున్నారు. ఫుడ్ పాయిజన్ జరిగినప్పుడు కారణాలు తేల్చి, బాధ్యులను గుర్తించనున్నారు. టాస్క్‌ఫోర్స్‌తో పాటు రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీలో హెడ్ మాస్టర్, ఇద్దరు పాఠశాల సిబ్బంది ఉండనున్నారు. ఈ కమిటీ వంట చేసే ముందు కిచెన్‌ను పరిశీలించి పరిశుభ్రతను నిర్ధారించాల్సి ఉంటుంది. అలాగే ఫుడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు భోజనం రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలి. ఈ మేరకు ఫేడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, గురుకులాల్లో పరిస్థితిని అధ్యయనం చేసేందుకు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల బాట నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ సీనియర్ నాయకులు మహిళ నేతలు సందర్శించనున్నారు. అలాగే గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు.

## మరోసారి ఢిల్లీకి రేవంత్ రెడ్డి

**నేడు ఏఐసీసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ నెల 29న ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ పెద్దలు, పార్టీ అగ్రనేతలు, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు, ముఖ్యనేతలు హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరు కానున్నారు. ఇందుకోసం ఆయన ఢిల్లీకి వెళ్తున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి దామోదర రాజనర్సింహ కూడా ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

## సర్వేలో సీఎం వివరాలు నమోదు

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి వివరాలు నమోదు చేయించుకున్నారు. ఎన్యుమరేటర్‌లు, అధికారులు ఆయన వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే పురోగతిపై సీఎం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి స్పందన ఎలా ఉందని ఆరా తీశారు. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు కచ్చితంగా సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. వీలైనంత త్వరగా కుల సర్వే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# దివ్యాంగులకు త్వరలోనే రూ.6,000 పింఛన్



**హైదరాబాద్, నవంబర్ 28 :** మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి సీతక్క తాజాగా పెన్షన్‌కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. దివ్యాంగుల పిం ఛన్‌ని త్వరలోనే రూ.6,000కి పెంచు తామని అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన దివ్యాంగుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా పింఛన్ పెంపుపై ఆమె మాట్లాడారు. అలాగే దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ నింపుతామని అన్నారు. మిగతా వారికీ పెంపు?: పెన్షన్ పెంపు అనేది ఒక్క దివ్యాంగులకు మాత్రమే ఉండదు. పెంచితే.. అన్ని రకాల పింఛను దారులకూ పెంపు ఉంటుంది. ఆ రకంగా చూస్తే వృద్ధులు, బీడీ కార్మికులందరికీ వర్తిస్తుంది. అందువల్ల పెన్షన్ పెంపు అనేది ఇప్పుడు కీలక అంశంగా మారింది. పెంపు ఎప్పుడో మంత్రి క్లారిటీ ఇవ్వలేదు. అతి త్వరలో అన్నారు. అది ఎప్పుడో మాత్రం చెప్పలేదు. డిసెంబర్‌లో పెంపు ఉండే అవకాశాలు లేవు. ఎందుకంటే.. మిగిలిన రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాలకు ఇచ్చేందుకే డబ్బు లేదు. అలాంటప్పుడు పెన్షన్ పెంపు డిసెంబర్‌లో ఉండటం కష్టమే. మరి జన వరి నుంచి ఇస్తారా అనేది చూడాలి. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుంది. అందువల్ల జనవరి నుంచి పెన్షన్ పెంచితే, ఇచ్చిన మాట నిలబె ట్టుకున్నట్లు అవుతుంది. పెంచకపోతే మాత్రం పెన్షన్ దారులను మోసం చేసినట్లే అవుతుంది. అందుకే.. పెంపు ఎప్పుడా అని వారు ఎదురుచూస్తున్నారు. ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో మాట ఇచ్చినట్లుగానే పెన్షన్లను పెంచాయి. కూటమి ప్రభుత్వం జూన్‌లో అధికారంలోకి వచ్చినా, పెన్షన్లను మాత్రం ఏప్రిల్ నుంచే పెంచింది. దాంతో ఏపీలో పెన్షనర్లు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో మాత్రం పెన్షన్లను పెంచకపోవడంతో వారంతా.. పెంపు ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా పెంచితే, వారు కూడా హర్షం వ్యక్తం చేస్తారు.

# కేటీఆర్.. దిలావర్‌పూర్‌కు రండి అక్కడే తేలుద్దాం

**హైదరాబాద్,నవంబర్ 28 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌కు రావాలని, ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారో అక్కడే తేల్చుకుందామన్నారు. అన్ని అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ ఎక్కడెక్కడో తిరగడం వృథా అని, ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దామన్నారు. ఎవరు అనుమతులు ఇచ్చారో అక్కడే తేల్చుదామన్నారు. సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఇథనాల్ కంపెనీకి గత ప్రభుత్వం అనుమతులిచ్చే నాటికి కంపెనీ డైరెక్టర్‌గా తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయి ఉన్నట్లు తెలిపారు. ఇథనాల్ కంపెనీ మరో డైరెక్టర్‌గా పుట్టా సుధాకర్ తనయుడు ఉన్నట్లు చెప్పారు. పుట్టా సుధాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకులని గుర్తు చేశారు. గతంలో గ్రామసభను నిర్వహించకుండానే ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. దిలావర్‌పూర్‌కు వచ్చేందుకు కేటీఆర్ సిద్ధమా? కాదా? చెప్పాలన్నారు. హాస్టళ్లలో వరుసగా జరుగుతున్న సంఘటనల వెనుక కుట్ర ఉందని భావిస్తున్నట్లు చెప్పారు. కుట్రలపై విచారణ జరిపి కుట్రదారులను బయటపెడతామని హెచ్చరించారు. కుట్రలకు పాల్పడే అధికారులపై క్రిమినల్ చర్యలు పెడతామన్నారు. అవసరమైతే అధికారులను సర్వీసుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాలను ఆధారాలతో బయటపెడతామన్నారు. హాస్టళ్లలోని ఘటనల వెనుక తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు.

# యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాలు విడుదల

**న్యూఢిల్లీ, నవంబర్ 28 :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ యూపీఎస్సీ ఈఎస్ఈ మెయిన్స్ 2024 రాసిన అబ్యర్థుల మార్కులను గురువారం విడుదల చేసింది. యూపీఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ (మెయిన్) ఎగ్జామినేషన్, 2024కు హాజరైన అభ్యర్థులు యూపీఎస్సీ అధికారిక వెబ్సైట్ ద్వారా తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు. యూపీఎస్సీ ఈఎస్ఈ మెయిన్స్ ఫలితాలు 2024 నవంబర్ 23న విడుదలయ్యాయి. మొత్తం 206 మంది అభ్యర్థుల నియామకానికి సిఫార్సు చేయగా, వారిలో 92 సివిల్ ఇంజనీరింగ్, 18 మెకానికల్ ఇంజనీరింగ్, 26 ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, 70 మంది ఇ అండ్ టి ఇంజనీరింగ్ అభ్యర్థులు ఉన్నారు. ఎంపికైన వారిలో జనరల్ కేటగిరీలో అత్యధికంగా 71 మంది, ఓబీసీల్లో 59 మంది, ఎస్సీల్లో 34 మంది, ఈడబ్ల్యూఎస్ లో 22 మంది, ఎస్టీల్లో 20 మంది ఉన్నారు. కాగా యూపీఎస్సీ ఈఎస్ఈ 2024 మెయిన్ లో ఉత్తీర్ణత సాధించిన వారిలో రోహిత్ ధోండ్గే మొదటి స్థానంలో నిలవగా, హర్షిత్ పాండే, లక్ష్మీకాంత్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. యూపీఎస్సీ ఇంజినీరింగ్ సర్వీసెస్ పరీక్ష జూన్ 2024లో జరిగింది, ఇంటర్వ్యూ లేదా పర్సనాలిటీ టెస్ట్ అక్టోబర్ 7, 8, 9, 10, 14, 15, 16, 17, 18, 21, 22, 23, 24, 25, నవంబర్ 4, 5, 6 తేదీల్లో జరిగింది. ఉదయం 9 గంటల నుంచి మొదటి షిఫ్ట్, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండో షిఫ్ట చొప్పున రెండు షిఫ్టుల్లో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ రిక్రూట్ మెంట్ డ్రైవ్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న సంస్థలో 251 ఖాళీలను భర్తీ చేయనుంది.

# మరో 3 లక్షల మందికి త్వరలో రుణమాఫీ

మొదటి పేజీ తరువాయి

రుణమాఫీకి రూ.18 వేల కోట్లు ఖర్చు చేశామని.. మిగతా రైతులకు కూడా అందజేస్తామని తెలిపారు. కుటుంబ నిర్ధారణ ప్రక్రియకు సమయం తీసుకోవటంతో పలువురు రైతులకు మాఫీ కాలేదని చెప్పారు. వ్యవసాయ శాఖాధికారులు గత 3 నెలలుగా రైతుల వివరాలు సేకరించారని, తప్పులను సరిచేశారని వివరించారు.వీరందరికీ ఈనెల 30వ తేదీన డబ్బులు చేస్తామని స్పష్టం చేశారు. కాగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ స్కీమ్ ను పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని సాంకేతిక కారణాలతో అధిక సంఖ్యలో రైతులకు రుణమాఫీ కాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం.. వారి వివరాలను సేకరించింది. కుటుంబ నిర్ధారణ చేసేందుకు మూడు నెలలపాటు సమయం తీసుకుంది. ఈ ప్రక్రియ పూర్తి కావటంతో రుణమాఫీ కాని వారికి స్కీమ్ ను వర్తింపజేయనుంది.

# పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు

- ఇంటర్నల్ మార్కులు పూర్తిగా రద్దు

**హైదరాబాద్,నవంబర్ 28 :** రాష్ట్రంలోని పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు జరిగాయి. ఇకపై పదో తరగతి పరీక్షలను 100 మార్కులకే నిర్వహించనున్నారు. ప్రస్తుతం పదో తరగతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహి స్తున్నారు. ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. ఇకపై 100 మార్కు లకు ఫైనల్ పరీక్షలు జరగను న్నాయి. 2024-25 విద్యా సంవత్స రం నుంచి ఈ నూ తన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ ఉత్తర్వు ల్లో పేర్కొంది.

# పార్టీ మార్పుపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం

మొదటి పేజీ తరువాయి

నమ్మకం పోతుందని చెప్పారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోతే పార్టీలు మారడం సహజమైపోతుందని తెలిపారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు... పిటిషన్ ను కొట్టివేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్ పరిధిలో ఉందని హైకోర్టు తెలిపింది. ఈ అంశంపై తగిన సమ యంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఇటీవల వెలు వరించిన తీర్పులో పేర్కొన్నా మని చెప్పింది. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే సదరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించలేమని స్పష్టం చేసింది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
29 నవంబర్
2024





# మహనీయుడు... మానవతామూర్తి జ్యోతిబాపూలే

## బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

హైదరాబాద్, నవంబర్ 28(రోమింగ్ న్యూస్): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతిబా పూలే గారికి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం మీడియాతో మాట్లాడారు.

ఆలోచనాపరుడు, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త మరియు రచయిత వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు, సమాజంలో మూఢ నమ్మకాలు, అంధవిశ్వాసాలతో నలిగిపోతూ అణగారిన బడుగు బలహీన వర్గాలకు కొత్తదారి చూపిన గొప్ప సామాజిక కార్యకర్త , దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక కార్యకర్త మహిళల ఉద్ధరణ కోసం, వారికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదురిం చడం కోసం కృషిచేశారు. తన భార్య సావిత్రీబాయి పూలేతో కలిసి దేశంలో స్త్రీల విద్య కోసం పోరాడి మహిళలకు పాఠశాల విద్యను . అందించారు. నాటి సమాజంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పూలే పోరాటాలు చేశారు. జ్యోతిబా పూలే భార్య సావిత్రిబాయి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా , తీర్చిదిద్ది, స్త్రీపురుషులు కులము తాలకతీతంగా విద్యనభ్యసించేలా మొదటి పాఠశాలను ప్రారంభిం , చారు. నాటి సమాజంలో వితంతువులు



ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితుల ను గ్రహించి వారి కోసం ఆశ్రమాన్ని స్థా స్థాపించారు .వితంతువులైన మహిళలకు పునర్వివాహాలపై ప్రజల్లో , చైతన్యం తీసుకువచ్చారు. జ్యోతిబా పూలే గారిని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలను దేశ ప్రధాని , నరేంద్ర మోదీ గారు ముందుకు , తీసుకెళ్తున్నారు. నరేంద్ర మోదీ గారు , బీసీ, ఎస్సీ, ఎస్టీలకు మేలు చేసేలా పాలన అందిస్తున్నారు. మహాత్మా జ్యోతిబా పూలే గారి ఆశయాలకు అనుగుణంగా ఓబీసీ వర్గానికి చెందిన సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి నరేంద్ర మోదీ గారిని దేశానికి ప్రధానమంత్రిగా చేసిన మనత భారతీయ జనతా పార్టీది. దేశంలో సామాజిక మార్పు జరగడానికి మూలకారకులు జ్యోతిబా పూలే, వారి శిష్యుడు అంబేద్కర్ అన్నారు....



రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. కాంగ్రెస్ పాలనలో మంత్రివర్గంలో, కార్పొరేషన్ పదవులు, నియామకాల్లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు సమఆదరణ కరువైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లో కులగణన చేస్తామని చెప్పారు." ఏడాది గడిచినా చేయలేకపోయారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇంతవరకు అమలు చేయలేదు. మహాత్మా జ్యోతిబా పూలే సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి.. బీసీ సబ్ ప్లాన్ కు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పారు. ఇంతవరకు చేయలేదు. బీసీ వ్యాపారస్తులకు రూ. 10 లక్షల మేర పూచీకత్తు రుణాలిస్తామన్నారు. లేకుండా మాటే మరిచిపోయారు. మహాత్మా జ్యోతిబా పూలే, దొడ్డి కొమురయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్, చ శ్రీకాంతాచారి విగ్రహాలను ఆవిష్కరిస్తామని చెప్పారు. ఇంతవరకు చేయలేదు. కాంగ్రెస్ పాలనలో అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు పురుగుల అన్నంతిని ఆసుపత్రులపాలవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు పోరాటం చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేలా బీసీ చైతన్య యాత్ర నిర్వహిస్తామన్నారు.

# బంగ్లాదేశ్‌లో మైనార్టీలను తరిమివేసే విద్వేష క్రీడ!




ఈ ఏడాది జులైలో ప్రధాని షేక్ హసీనా అధికారం నుంచి వైదొలిగిన నాటి నుంచి బంగ్లాదేశ్ లోని హిందూ మైనార్టీలు లక్ష్యంగా తీవ్ర స్థాయిలో దాడులు జరుగుతున్నాయి. హసీనాను దించివేసే క్రమంలో మొదలైన అల్లర్లు, దారుణాలు పెరుగుతున్నాయే కానీ తగ్గ లేదు. హిందవులు లక్ష్యంగా ఈ అల్లర్లు సాగుతూనే ఉన్నాయి. ఆధ్యాత్మికవేత్త చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్ ఆ దేశంలో మైనారిటీల దుస్థితికి తాజా ఉదాహరణ. మైనారిటీల హక్కుల కోసం గళం విప్పే దాస్ బంగ్లాదేశీ జాతీయ పతాకాన్నిఅవమానించారంటూ దేశద్రోహ నేరం మోపారు. ఆయనను అరెస్ట్ చేసి, బెయిలివ్వకుండా కస్టడీకి పంపారు. అంతేకాదు, అంతర్జాతీయ శ్రీకృష్ణ సమాజం(ఇస్కాన్)పై నిషేధం విధించనున్నట్టు బంగ్లా సర్కార్ ప్రకటించింది. ప్రస్తుతం ఆ పక్రియ కొనసాగుతోందని అటార్నీ జనరల్(ఏజీ) వెల్లడించారు. ప్రభుత్వం ఇస్కాన్ ని మత సంస్థగా పేర్కొంది. చిన్మయ్ అరెస్టు నేపథ్యంలో ఈ ప్రకటన తీవ్ర దుమారం రేపుతోంది. ఇస్లాం అధికారిక మతమైనా, లౌకికవాద, ప్రజాస్వామ్య దేశంగా, సమానత్వానికి రాజ్యాంగ బద్ధులమని చెప్పుకొనే బంగ్లా ఆ మాటకు తగ్గట్టు వ్యవహరించడం ఎప్పుడో మానేసింది. అందుకు తగ్గట్టే తాజాగా 'ఇస్కాన్'ను ర్యాడికల్, మత ఛాందసవాద సంస్థ అని బంగ్లా అటార్నీ జనరల్ అభివర్ణించడం ఆందోళనకరం. ఆధ్యాత్మిక చైతన్యం, పీడిత జన సముద్ధరణ కోసం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాల్లో పనిచేస్తున్న ఒక సంస్థపై అలాంటి నిర్ణయం తీసుకోవాలనుకోవడం బుద్ధిలేని పని. మరోవైపు, చిన్మయ్ అరెస్టును భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు పాకిస్థాన్‌ను తలపిస్తోందని అధికార బీజేపీ నేతలు మండిపడుతున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ÷-రస్తుతం బంగ్లాదేశ్‌లోభారత్‌పై వ్యతిరేక ప్రచారాన్ని పెంచే కార్యక్రమం నడుస్తోంది. తీవ్రవాద శక్తులను ప్రోత్సహించడం వంటివి బంగ్లాదేశ్‌ను పూర్తి అరాచక రాజ్యంగా మారుస్తున్నా యన్నారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం చర్యలే ఇందుకు కారణమని చెప్పాలి. హిందూ, బౌద్ధ దేవాలయాలపై దాడులు తరచూ జరుగుతున్నాయి.

**దేశంలో ఏదో ఒక చోట మైనార్టీలు, ముఖ్యంగా హిందువులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. షేక్ హసీనా రాజీనామా అనంతరం.. గతంలో నిషేధానికి గురైన 'బంగ్లాదేశ్ జమాతే ఇస్లామీ' వంటి తీవ్రవాద సంస్థలు మళ్లీ రెచ్చిపోతున్నాయి. ఈ తీరును చూస్తుంటే మైనార్టీ వ్యతిరేక భావజాలం పెరుగుతున్నట్లు స్పష్టమవుతోంది. హసీనా వెళ్లిపోయిన తర్వాత బంగ్లాదేశ్‌లో రాజకీయ శూన్యత ఏర్పడింది. అదే సమయంలో తీవ్రవాద సంస్థలు మళ్లీ రెచ్చిపోతుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వీటిలో విదేశీ జోక్యం ఉందనే వారి వాదనను కొట్టిపారేయలేము. ఢాకాలోని పాక్ రాయబార సంస్థ ముందు చోటుచేసుకుంటున్న కార్యకలాపాలు ఇందుకు ఉదాహరణ. కొన్ని తీవ్రవాద సంస్థలతో పాకిస్థాన్ సన్నిహితంగా మెలుగుతోందనేది బహిరంగ రహస్యం. మైనారిటీలను పూర్తిగా తరిమేసి, బంగ్లాను హిందూ రహిత దేశంగా మార్చాలనే కుట్ర దీని వెనక ఉన్నట్టు కనిపిస్తోంది.**

ఈ అల్లర్లు, అల్పసంఖ్యాక హిందువులపై దాడుల వెనుక మత ఛాందస జమాతే ఇస్లామీ ఉందనేది స్పష్టం. హసీనా సర్కారు కాలంలో నిషేధానికి గురైన ఈ ర్యాడికల్ గ్రూపు, అలాగే బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ)లు యూనస్ యంత్రాంగంలో భాగమే. అసలు ఈ ప్రయత్నమంతా ఇస్లామిక్ షరియత్‌ను ప్రవేశపెట్టి, బంగ్లాదేశ్‌ను ప్రజాస్వామ్య ఎన్నికలు, పార్లమెంట్‌తో పని లేని దేశంగా మార్చాలనే వ్యూహంలో భాగమని ఒక వాదన వినిపిస్తోంది. మరోవైపు, జూలై నాటి ప్రజా ఉద్యమంతో ఆఫ్ఘనిస్తాన్ లాగానే బంగ్లాను తమ ప్రయోగశాలగా చేసుకోవాలని పాశ్చాత్య ప్రపంచం భావిస్తున్నట్టుంది. అప్పుడిక బంగ్లా మరో తీవ్రవాద కేంద్రంగా మారే ప్రమాదముంది. అది భారత్‌కే కాదు... యావత్ ప్రపంచానికి నష్టం. నిజానికి, ఆసియా ? పసిఫిక్ కూటమిలో బంగ్లాను భాగం చేసుకొని, లబ్ది పొందాలని అమెరికా భావించింది. హసీనా సర్కార్ అందుకు ఒప్పుకోకపోవటంతో అది కుదరలేదు. మొన్నటి అమెరికా ఎన్నికల్లో ట్రంప్ గెలవడం బంగ్లాకు చెడు పరిణామం. మధ్యంతర సర్కార్ సారథి ప్రొఫెసర్ మహమ్మద్ యూనస్ కు ట్రంప్ ద్వేషి గా పేరుంది. ట్రంప్ పగ్గాలు చేపట్టాక బంగ్లాపై కఠినవైఖరి అవలంబిస్తారని యూనస్‌కు తెలుసు. అందుకే, ఆలోగా మైనారిటీలపై అల్లర్లను ఆఖరి అస్త్రంగా చేసుకున్నారనే వాదన కూడా ఉంది. 1930లో బంగ్లాలో 30 శాతం పైగా ఉన్న హిందువులు ఇప్పుడు కేవలం 8 శాతానికి పడిపోయారనే వాస్తవం అక్కడ జరుగుతుందో చెప్పకనే చెబుతోంది. ప్రాణ భయంతో బతుకుతున్నఅక్కడి హిందువులను కాపాడేందుకు భారత ప్రభుత్వం క్రియాశీలంగా వ్యవహరిం చాల్సివుంది. కేవలం మాటలకు పరిమితం కాకుండా చేయగలిగినదంతా చేయాలి. యూనస్ సర్కార్‌పై అంతర్జాతీయంగానూ ఒత్తిడి తేవాలి.

# ధనిక దేశాల దురాశ ...మొక్కుబడిగా 'కాప్' సదస్సులు

ప్రపంచ వాతావరణ సదస్సు కాప్-29 అజర్ బైజాన్‌లోని బాకులో జరిగింది. నవంబర్ 11-22 మధ్య జరగాల్సిన ఈ సదస్సును అంతర్గత విభేదాలు, వాగ్వివాదాల వల్ల రెండు రోజులు పొడిగించారు. అయినా వాతావరణ మార్పులను సమష్టిగా ఎదుర్కోవాలన్న లక్ష్యం నీరుగారిపోయిందని వర్ధమాన దేశాలు నిరసిస్తున్నాయి. గ్లోబల్ వార్మింగ్ అనేది, ఇంకేమాత్రమూ శీతల దేశాల శాస్త్రీయ చర్చలకో, ఎవరో కొందరు ÷-లకైమెట్ శాస్త్రవేత్తల హెచ్చరికలకో పరిమితమైనది కాదు. ఆ ఫలితాలను ఇప్పుడు స్వయానా అనుభవిస్తున్నాం. ఉత్తర భారతం లోనే కాదు, యూరోప్‌లో కూడా ఉష్ణోగ్రతల రికార్డులు బద్దలవుతున్నాయి. భూ ష్ణోగ్రతలను 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ తగ్గించాలనే ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. సగటు ఉష్ణోగ్రతలను, 20 ఏళ్లకు లెక్కించి చెప్పాలనే సాంకేతిక




కారణం పక్కన పెడితే, ఇప్పటికే 1.5 డిగ్రీల మార్కును దాటేశాము. వాతావరణ మార్పుల తీవ్రత వల్ల చాలా ప్రాంతాలు నివాసయోగం కాకుండా పోతున్నాయి. వాతావరణ విపరీతాల వల్ల దిగువ ప్రాంతాలే కాక, అన్ని ప్రాంతాలకూ తీవ్రమైన నష్టం జరుగుతోంది. చరిత్రలో ఒక లక్షా 25 వేల

సంవత్సరాలకు ముందు మనుషులు ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొన్నారు. ఆఫ్రికాను వదిలి యురేషియాకు పోతున్న సందర్భం అది. ఇప్పుడు మళ్లీ ఈ వాతావరణ అస్థిరతలు ఎక్కడికి దారితీస్తాయో, అర్థం కాని పరిస్థితి ఉంది. ధనిక దేశాలు బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాలను దీర్ఘకాలంగా వాడుతున్నాయి. ఇది భూగోళం వేడెక్కడానికి కారణమవుతోంది. దీనివల్ల సముద్రాలు

పొంగి ద్వీపదేశాలు ముంపునకు గురవుతున్నాయి. అవి క్రమంగా అదృశ్యమయ్యే ప్రమాదముంది. వాతావరణ మార్పులు తెచ్చిపెడుతున్న వరదలు, తుపానులు, అనావృష్టి వంటివి పేద దేశాలను ఎక్కువగా నష్టపరుస్తున్నాయి. ఈ నష్టాలకు పరిహార నిధిని ఏర్పాటు చేస్తారనీ, దాని పరిమాణాన్ని కాప్-29లో నిర్ణయిస్తారని ఆశించారు. భూతాపానికి దారితీస్తున్న కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు కొత్త మార్గాలను గుర్తిస్తారనీ భావించారు. భూఉష్ణోగ్రత పెరుగుదల 2030కల్లా 1.5డిగ్రీల సెల్సియస్ ను చేరుకుని, ఆపైన మించిపోవచ్చని ఐరాస అనుబంధ సంస్థ యూఎన్ఈపీ తాజా నివేదిక హెచ్చరించింది, దీన్ని నివారించడానికి కాప్-29 దిశానిర్దేశర చేస్తుందని అందరూ విశ్వసించారు. వాతావరణ మార్పుల నిరోధానికి గతంలో క్యోటో, పారిస్, గ్లాస్గో, దుబాయ్ సదస్సుల్లో తీసుకున్న నిర్ణయాల అమలుకు కాప్-29 గట్టి చర్యలు తీసుకొంటుందనీ భావించారు. భూతాపానికి బాధ్యులైన సంపన్న దేశాలు మరింత ఎక్కువ బాధ్యత తీసుకుని శిలాజ ఇంధన వినియోగాన్ని తగ్గించాలనే డిమాండ్ ఉంది. వాతావరణ మార్పుల వల్ల నష్టపోతున్న తమకు భారీగా ఆర్థిక సాయం చేయాలనీ పేద దేశాలు కోరుతున్నాయి. ఇందుకోసం కాప్-29 సదస్సులో ఎక్కువ నిధులిస్తూ నూతన సమష్టి పరిమాణాత్మక లక్ష్యాల నిర్దేశర జరుగుతుందని ఆశించారు. తీరా కేటాయింపులను చూసి

వర్ధమాన దేశాలు పెదవి విరిచాయి. తీవ్ర నిరసననూ తెలిపాయి. సంపన్న దేశాలు తమ కష్టనష్టాలను పట్టించుకోకుండా తోచినంత విదిలిస్తున్నాయని అవి మండిపడుతున్నాయి. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి ఏటా 1.3లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక సాయం అవసరమని పేద దేశాలు స్పష్టంచేస్తున్నాయి. కానీ, కాప్-29లో ధనిక దేశాలు 30 వేల కోట్ల డాలర్లతో సరిపెట్టాయి. అది కూడా 2035 నుంచి అందిస్తామని మెలిక పెట్టాయి. ఇది అరకొర మొత్తమేనని

భారత్ సైతం గట్టిగా నిరసించింది. నైజీరియా, క్యూబా, బొలీవియా, చిన్న ద్వీప రాజ్యాల సంఘం, ఆఫ్రికా గ్రూపు, అల్పాదాయ దేశాల సంఘం కూడా నిరసన గళం విప్పాయి. సంపన్న రాజ్యమైన కెనడా కూడా పేద దేశాలతో గొంతు కలపడం విశేషం. వాతావరణ్గ ÷నాన్స్ సమస్య ఇకముందూ రగులుతూనే ఉండే అవకాశం కనిపిస్తోంది. సంపన్న దేశాలు 2020 నుంచి వాతావరణ్గ ÷నాన్స్ కింద ఏటా 10 వేల కోట్ల డాలర్లు ఇస్తామని వాగ్దానం చేశాయి. 2022లో సదరు లక్ష్యాన్ని అందుకున్న ఆ దేశాలు 2025 వరకు దీన్ని కొనసాగిస్తామన్నాయి. ఇప్పుడు తమ సాయాన్ని 30వేల కోట్ల డాలర్లకు

పెంచుతున్నామనీ, అదీ ఉదారంగా ఇస్తున్నదేనని వాదిస్తున్నాయి. వాస్తవానికి 2030కల్లా 50వేల కోట్ల డాలర్ల సాయం అందిస్తామని అవి మొదట్లో ప్రతిపాదించాయి. అది చివరికి 30వేల కోట్ల డాలర్లకు తగ్గింది. వచ్చే ఏడాది బ్రెజిల్‌లో జరిగే కాప్-30 సభలో వార్షిక వాతావరణ ్గ÷నాన్స్‌ను 1.3లక్షల కోట్ల డాలర్లకు పెంచే విషయం పరిశీలిస్తామన్న మాటతో సరిపెట్టేశారు. వాతావరణ వైపరీత్యాలతో 2049 నాటికి అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఏటా 19 నుంచి 59 లక్షల కోట్ల డాలర్ల మేర నష్టం వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబరు-అక్టోబరు మాసాల్లో కేవలం రెండు తుపాన్లతో అమెరికాకు 10వేల కోట్ల డాలర్ల నష్టం సంభవించింది. 2023లో చైనా ప్రకృతి ఉత్పాతాలతో 4200 కోట్ల డాలర్ల ఆర్థిక నష్టాన్ని చవిచూసింది. పేద దేశాల సంగతి చెప్పనవసరమే లేదు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో పేద దేశాలకు ఆర్థిక సాయం కోసం 72 కోట్ల డాలర్లతో నష్టనివారణ నిధిని ఏర్పాటు చేయాలని కాప్-29 నిశ్చయించింది. ఇది ఏ మూలకూ సరిపోదు. అమెరికా 1.75 కోట్ల డాలర్లను నిధికి అందిస్తానని వాగ్దానం చేసింది. అయితే,

వాతావరణ మార్పులు బూటకమని వాదించే ట్రంప్ ప్రభుత్వం రానుంది. దీంతో ఆ కొద్ది సాయమైనా అందేది అనుమానమే. ప్రపంచంలో పునరుత్పాదక ఇంధన వనరుల ఉత్పత్తి సామర్థ్యాన్ని 2030కల్లా మూడు రెట్లు పెంచాలనేది కాప్-29 లక్ష్యం. కానీ, శిలాజ ఇంధన వినియోగాన్ని తగ్గించడానికి ప్రత్యేక తీర్మానం చేయకపోవడం గమనార్హం. దీనివల్ల సంపన్న దేశాలు బొగ్గు, చమురును యథేచ్ఛగా వినియోగిస్తాయనే ఆందోళన వ్యక్తమైంది. వాతావరణ మార్పుల నిరోధానికి సంపన్న, వర్ధమాన దేశాలు ఒక్కతాటిపై నడవడం తప్పనిసరి. ఈ విషయంలో ఏకాభిప్రాయం లోపించడం కాప్-29లో స్పష్టంగా కనిపించింది. ఇక, ఇప్పుడు భూగోళం ఒక ప్రమాదపు అంచున ఉంది. ఇక వెనక్కు తీసుకోలేనంతగా వాతావరణ మార్పులు జరుగుతున్నాయి. ఇది ఇక ఒక్క ధనిక దేశాల సమస్య మాత్రమే కాదు. అయితే వారి దృష్టి అంతా ఇప్పుడు ఉక్రెయిన్‌లో రష్యాను ఏ విధంగా సైనికంగా ఓడించాలి, చైనాను ఆర్థికంగా

ఎట్లా చుట్టుముట్టాలి అనేదే. పాలస్తీనాలో మానవ హననం జరిగినా సరే. చమురు సమృద్ధిగా వున్న పశ్చిమాసియాను లొంగదీసుకోవడానికి ఇజ్రాయిల్‌ను ప్రయోగించడం, మిగిలిన ప్రపంచంపై ఆధిపత్యం చలాయించడం ఎలా? అన్నదే వారి ఆసక్తి.ఇదే వారి సూత్ర బద్ధత (రూల్ బేస్డ్ ఆర్డర్). జి7 దేశాలు, ప్రకృతి నియమాలకే కాదు. ఇతర దేశాలకు కూడా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయి. తమ పెత్తనాన్ని నిలుపు కోవడానికి గుప్పెడన్ని ధనిక దేశాలు అందరి భవిష్యత్తును ఫణంగా పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒక మెరుగైన ప్రపంచాన్ని ఏ విధంగా నిర్మించుకోవాలనేది పెద్ద సవాలు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
29 నవంబర్
2024





# మహిళా శిశు సంక్షేమ శాఖలో బోగస్ సర్టిఫికెట్స్ బాగోతం

## యాదాద్రి జిల్లాలో వెలుగు చూసిన వైనం

## కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్

భువనగిరి, రోమింగ్ న్యూస్: బాలల పరిరక్షణ విభాగం యాదాద్రి భువనగిరి నందు పనిచేస్తున్న సిబ్బందిలో కొంతమంది బోగస్ సర్టిఫికెట్స్ తో ఉద్యోగం చేస్తున్నట్లు తెలియ వచ్చింది. గత నెలలో బాలసదనం నందు చైల్డ్ అబ్యూస్ కేసు విషయంలో నిర్లక్ష్యం వహించారని ఇద్దరు సిబ్బందిని విధుల నుండి తొలగించడం జరిగింది. అదేవిధంగా ఇందులో ఇన్స్టిట్యూషనల్ కేర్ ఆఫీసర్ తన విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా తన రాజకీయ పలుకుబడితో ఉద్యోగాన్ని నిలుపుకున్నది కానీ ఈమె విషయంలో లోతుగా పరిశీలించగా ఈమె 2010 సంవత్సరంలో డిగ్రీ ఉత్తీర్ణత కాగా 2009 నుండి 2012 వరకు ఒక స్వచ్ఛంద సంస్థ లో పని చేసినట్లు మరియు 2014 నుండి 2018 వరకు మరొక సంస్థలో పనిచేసినట్లు బోగస్ సర్టిఫికెట్ను సృష్టించి ఉద్యోగం పొందినట్లు తెలియ వచ్చింది.ఏక కాలంలో స్వచ్ఛంద సంస్థ లో పనిచేయడం మరియు రెగ్యులర్ డిగ్రీ ని ఏ విధంగా చేసిందో అట్టి సర్టిఫికెట్ ఏ విధంగా అంగీకరింపబడుతుందో అర్థం కావడం లేదు, ఇంకో విచిత్రం ఏంటంటే నారాయణకేడ్ లో 2014 నుండి 2018 వరకు ప్రజాభ్యుదయ సేవా సొసైటీలో స్వచ్ఛంద సంస్థ లో పని చేసినట్లు బోగస్ సర్టిఫికెట్ను జతపరచడం జరిగినది అయితే నారాయణఖేడిలోని స్వచ్ఛంద సంస్థ 2010 వరకే %వీజుణబౌాచీ% మరియు యూనిసెఫ్ ఫండ్స్ తో ఆర్గనైజేషన్ పనిచేయడం జరిగినది. ఆ తర్వాత ఫండింగ్ లేని ఆర్గనైజేషన్ లో ఈమె పని పనిచేసినట్లు బోగస్ సర్టిఫికెట్ తో పెట్టడం కొసమెరుపు, ఇకనైనా ఇట్టి విషయంపై పూర్తి విచారణ చేసి ఉద్యోగం నుండి తొలగించి బోగస్ సర్టిఫికేట్ పెట్టినందుకు క్రిమినల్ చర్యలు తీసుకొని ఇన్ని సంవత్సరాలు పొందిన వేతనాన్ని తిరిగి రికవరీ చేయాల్సిందిగా AISF జిల్లా విభాగం డిమాండ్ చేయడం జరిగింది. లేనియెడల ఇట్టి విషయంపై పెద్ద ఎత్తున ఆందోళన చేయనున్నట్లు AISF జిల్లా అధ్యక్షులు తెలిపారు.అదేవిధంగా ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత శాఖ డైరెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ గార్లకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు

# బాల్య వివాహాలపై స్కోప్ పోరాటం

## బాల్య వివాహ రహిత జిల్లాగా యాదాద్రి భువనగిరిని చేద్దాం

## స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ ( స్కోప్ ) వెల్లడి








భువనగిరి, రోమింగ్ న్యూస్: బాల్య వివాహ ముక్త ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని భువనగిరి జిల్లా కేంద్రంలో స్కోప్ ఆధ్వర్యంలో జరిగిన బాల్య వివాహం ముక్త కార్యక్రమంలో ప్రసంగించిన వక్తలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బాల్య వివాహ ముక్త భారత్ బాల్య వివాహారహిత భారత్ ప్రచారాన్ని న్యూఢిల్లీలో ప్రారంభిస్తున్న నేపథ్యంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ ( స్కోప్) ఎన్జీవోతో ర్యాలీలు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం నిర్వహిస్తు చైతన్యాన్ని నూరిపోస్తున్నది.

ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ జయశ్రీ జిల్లాను బాల్య వివాహ రహితగా చేయాలని తీర్మానించారు. స్కోప్ అనేది జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ లో భాగం ఇది బాలల రక్షణ హక్కుల కోసం పనిచేస్తున్న 250 పైగా ఎన్జీవో పార్ట్నర్స్ జాతీయ కూటమిలో ఒకటి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం బాల్ వివాహ్ ముక్తభారత్ ప్రచారాన్ని ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో ప్రారంభించడం జరిగిందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లాలో స్కోప్ సంస్థ తో ర్యాలీలు ప్రతిజ్ఞ కార్యక్రమాలలో జిల్లా యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 400 పైగా జిల్లాలో పనిచేస్తున్న 250 పైగా చైల్డ్ ప్రొటెక్షన్ ఎన్జీవో పార్ట్నర్స్ జాతీయ నెట్వర్క్ జస్ట్ ఫర్ చిల్డ్రన్ జే ఆర్ సి కూటమిలో పార్ట్నర్ గా ఉంది. సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ఈ వేడుకల్లో యాదాద్రి భువగిరిజిల్లాలో పాల్గొని డబ్ల్యూహెచ్వో బాల్యవిహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. జిల్లా వ్యాప్తంగా వందలాది మంది గ్రామస్తులు గ్రామ పెద్దలు చైల్డ్ మ్యారేజెస్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సీఎం పీవో ఆశా వర్కర్లు జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు మహిళలు ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించడానికి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి నవంబర్ 27న ప్రకటించిన బాల వివాహ్ ముక్త భారత ప్రపంచానికి ప్రతిస్పందనగా జిల్లాలో ఈ కార్యక్రమం జరిగింది. దేశంలోని అన్ని గ్రామ పంచాయతీలు పాఠశాలలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఆమె ప్రతిజ్ఞ చేశారని ఈ ప్రచారం 25 కోట్ల మందికి చేరుతుందని భావిస్తున్నారు. బాల్య వివాహాల గురించి సులభంగా తెలియజేయడానికి ఒక జాతీయ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ నుండి వచ్చిన శంకర్ మాట్లాడుతూ దేశ వ్యాప్త ప్రచారం గురించి మరియు ఇది కొత్త స్థాయిలో వారి పనిని ఎలా వేగవంతం చేస్తుందని దాని గురించి మాట్లాడుతూ ఎన్జీవో డైరెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అధికారుల స్థానిక పెద్దలతో కలసి జిల్లాలో పనిచేస్తున్నామని, ఇలాంటి విహాహాలను అరికట్టాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రచారం ఈ పోరాటానికి కొత్త శక్తిని మద్దతును ఇస్తుంది. ఇన్నాళ్లు సాగిన పోరాటం ఎటకేలకు బాల్య వివాహాలకు ముగింపు పలకడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చే క్షణం బాల్యవిహాల నేరానికి ఇకపై ఏ ఆడపిల్లకు కూడా మూగబోదని ప్రతి బిడ్డకు సరైన బాల్యాన్ని అందించేందుకు తమ శక్తి మేరకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ చైర్ పర్సన్ జయశ్రీ, డిఎల్ఎస్ఎ డిపార్ట్మెంట్ నుండి జి. శంకర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్ కుమార్, మరియు ఎస్ఐ అర్జున్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడి భాస్కర్, డిసిపిఓ నుండి కవిత, డీఈఓ ఆఫీసు నుండి శ్రీహరి అయ్యంగారు, సఖి నుండి లావణ్య , ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, స్కోప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉప్పలయ్య , స్కోప్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సోమ నరసయ్య, చైల్డ్ లైన్ నుండి స్వప్న,మరియు కైలాస విద్యార్థి స్కోప్ స్టాప్ భాగ్యలక్ష్మి,సురేషు, అశ్విని,నరసింహారాజు అలాగే భగాయత్ హైస్కూల్ మరియు గర్ల్స్ హైస్కూల్, బీచ్ మహల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# గౌడులారా... గోపా 43వ కార్తీక వనభోజనాలకు రారండి

## సంజీవయ్య పార్కులో డిసెంబర్ 1న నిర్వహణకు రంగం సిద్ధం.

## ఏర్పాట్లలో నిమగ్నమైన ఈసీ.

## హాజరుకానున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్. పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

## ఎమ్మెల్యేలు... ఎంపీలు.. మాజీ మంత్రులూ రానన్నారు.








హైదరాబాద్, రోమింగ్ న్యూస్: గౌడ్ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా ) 43వ కార్తీక వనభోజనాల ఏర్పాట్లు ముమ్మరం చేశారు. గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి జీ.ఎస్ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి మొగిలి రఘునాథ్ గౌడ్ ఇతర కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే పలు కమిటీలు ఏర్పాట్లను పూర్తిచేసే ప్రక్రియలో ముందున్నాయి. కనీ విని ఎరుగని విధంగా ఆటల పోటీలను నిర్వహించి మన్నలను పొందేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అదేవిధంగా మంత్రుల స్థాయిలో సభ జరగనున్నందున ఉల్లాసంగా ఉత్సాహంగా సభా కార్యక్రమాన్ని జరిపేందుకు వ్యూహ రచన చేస్తున్నారు. డిసెంబర్ 1వ తేది ఆదివారం ఉదయం 8 గంటలకు ఉసిరి చెట్టు వద్ద జరిగే పూజ కార్యక్రమంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. గోపా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వనభోజనాల కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. 50 ఏళ్ల పండుగను త్వరలో జరుపుకొనున్న గోపా ఈ సంవత్సరం జరిగే వనభోజన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నది. గౌడులు ఆర్థికంగా.. సామాజికంగా రాజకీయంగా... ఎదగడానికి అవసరమైన వాతావరణం ప్రస్తుతం ఉన్నందున దీన్ని ఉపయోగించుకునే విషయంలో గోపా పెద్దన్న పాత్ర వహించాలని మేధావి వర్గం సూచిస్తున్న నేపథ్యంలో ఆ స్థాయిలో వ్యూహరచన చేస్తున్నారు. హైదరాబాద్, తెలంగాణలోని చాలా వరకు జిల్లాల్లో ఇప్పటికే గోపా బలపడినది. పెద్ద ఎత్తున గౌడ మేధావి వర్గాన్ని తరలివచ్చేందుకు జిల్లాల వారీగా ఏర్పాట్లు పూర్తయ్యాయి.

### వనభోజనాలకు అతిథులు

కార్యక్రమానికి అతిథులుగా సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, మాజీ మంత్రి టీ దేవేందర్ గౌడ్ మాజీమంత్రి జి. రాజేశం గౌడ్ విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ శాసనసభాపతి కే స్వామి గౌడ్,, మాజీ ఎంపీ లు మధుయాష్కి గౌడ్, బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్సీలు రాజలింగం గౌడ్, గంగాధర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, సత్యనారాయణ గౌడ్, కూన శ్రీశైలం గౌడ్, మాజీ ఎమ్మెల్యే లు బిక్షమయ్య గౌడ్, నందీశ్వర్ గౌడ్ తదితరులను ఆహ్వానించారు. అదేవిధంగా విశిష్ట అతిథిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం ను ఆహ్వానించారు.

తెలంగాణ స్టేట్ ఉమెన్ కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద గౌడ్, పదవీ విరమణ చేసిన ఐఏఎస్ అధికారిని అనిత రాజేంద్ర గౌడ్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, తెలంగాణ స్టేట్ హ్యాండీక్రాఫ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్, బీసీ కమిషన్ నెంబర్ బాలలక్ష్మి గౌడ్, గోపా మాజీ అధ్యక్షులు డాక్టర్ సాయిబాబాగౌడ్, ఈడా శేషగిరిరావు గౌడ్ వెంకటరాజ్యం గౌడ్, విజయభాస్కర్ గౌడ్, ఎం రమేష్ బాబు గౌడ్, గౌడ్ హాస్టల్ అధ్యక్షులు జి. చక్రవర్తి గౌడ్ తదితరులు కూడా హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు.

# ఆలేరు ప్రభుత్వ దవాఖాన తనిఖీ

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆలేరు, రోమింగ్ న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ను గురువారం రాత్రి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు కస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన వైద్యులతో మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. హాస్పిటల్ లో సిబ్బంది కొరత ఉందని ఎమ్మెల్యే దృష్టికి డ్యూటీ లో ఉన్నవారు తీసుకు వెళ్లారు. ఎక్స్ రే నిర్వాహకులు లేకపోవడం వలన హాస్పిటల్ కు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి, ఎక్స్ రే నిర్వాహకుని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా గడువు ముగిసిన ఇంజక్షన్లు లభ్యమయ్యాయి, ఎమర్జెన్సీ ప్లేస్ లో గడువు ముగిసిన ఇంజక్షన్లు పెట్టడం ఏంటని వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి గడువు ముగిసిన మందులను తొలగించాలన్నారు.

ఆ తర్వాత వైద్యం తీసుకుంటున్న రోగులను మందలించి వారి ఆరోగ్య పరిస్థితులను, డాక్టర్లు వైద్యాన్ని ఏరకంగా అందిస్తున్నారు ఆస్పత్రిలో సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు..

# గుట్ట మండల ఎంఆర్పిఎస్ నాయకులకు సన్మానం



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బూడిద జానీ మాదిగ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గ నీకీ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ పాల్గొని మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ నేత్రుత్వంలో గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఆగస్టు 1తారీకు నాడు సుప్రీం కోర్టు ఏ రాష్ట్రనికి ఆ రాష్టం వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పును ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిదంగా మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీలను ఏర్పాటు చేసుకొని వారిని సన్మానం చేయడం జరిగింది మండల అధ్యక్షులు గా ఆకారపు లక్ష్మి నారాయణ మాదిగ అధికార ప్రతినిధి గా వద్దిగాల్ల రాజు మాదిగ మండల ఉప అధ్యక్షులు గా గోపి నాగరాజు ను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో యాదగిరి గుట్ట 3వార్డు కౌన్సిలర్ బూడిద సురేందర్ మాదిగ బూడిద నాగరాజు మాదిగ పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో ప్రజా పాలన కళాయాత్ర



చౌటుప్పల్, రోమింగ్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024లో భాగంగా, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ మరియు డి .పీ.ఆర్. ఓ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల రెండు బృందాలుగా గురువారం ప్రజా పాలన కళాయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా, మొదటి బృందం చౌటుప్పల్ మండలంలోని ఎస్ లింగోట, మందొలగూడెం , నేల పట్ల గ్రామ పంచాయతీ పరిసర ప్రాంతాలు , అలాగే రెండవ బృందం గుండాల మండలంలోని గుండాల ,పెద్ద పడిశాల, వస్త కొండూరు గ్రామ పంచాయతీ పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు పాటలతో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయతీ సిబ్బంది, సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో పూలే వర్ధంతి వేడుకలు



భువనగిరి, రోమింగ్ న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షుడు దుర్గావతి లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పూలే చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ పూలే మంచి సంఘసంస్కర్త మరియు వారు సమాజానికి చేసిన చేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరాం ,జిల్లా కార్యాలయ కార్యదర్శి ఉడుత భాస్కర్,కొల్లోజు సతీష్,మంగు నర్సింగరావు ,కల్లూరి జహంగీర్ ,పెంటబోయిన నాగరాజు ,బండారి శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు..

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
29 నవంబర్
2024





# రుణమాఫీ పేరుతో పంగనామాలు

**హైదరాబాద్, నవంబర్ 28 :** రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని బీఆర్ఎస్ లబోదిబోమంటుం టే.. కాంగ్రెస్ మాత్రం రైతు పండుగను 3 రోజులు చేసేం దుకు భారీ ప్లాన్ వేసింది. లక్షల మంది రైతుల్ని మహబూబ్ నగర్ జిల్లాకి తరలించబోతోంది. ఇదే బీఆర్ఎస్‌కి నచ్చట్లే దు. రైతులకు కాంగ్రెస్ సర్కార్ ఏమీ చెయ్యకపోగా, రైతు పండుగ చెయ్యడమేంటని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి అంశాలపై తరచూలో ట్వీట్లు పెట్టే కేటీఆర్.. తాజాగా మరోసారి అదే చేశారు. ఓ భారీ ట్వీట్ పెట్టారు.. అందులో.. "సిగ్గు లేదా జీడిగింజా అంటే - నల్లగున్నా నాకేం సిగ్గు అన్నదంట! రైతు భరోసాకు ఎగ నామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టి, పం టల కొనుగోళ్లకు శఠగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ ఎగ్గొట్టి, దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించి, రామన్నపేటను రావణకాష్టం చేసి, లగచర్ల రైతుల ను జైలుపాలు చేసి, అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "రైతు పండు గలా ? పండుగలు మీకు, పస్తులు రైతులకు, చెప్పింది బారానా, చేసింది చారానా, కల్లాల్లో ధాన్యం పోసి, కళ్లల్లో వత్తులు వేసుకొని, కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు. నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేపట్టకపోవడంతో, అడ్డికి పావుశేరు లెక్కన దళారులకు అమ్ముకుంటున్నారు" అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.



### మీ పోరాటాలకు నా సెల్యూట్ : కేటీఆర్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కొనసాగుతున్న ప్రజల నిరసనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ క్రమంలో తెలంగాణకు చెందిన పలువు రు మహిళల పోరాటానికి సంబంధించిన ఫొటోలను షేర్ చేశారు. వారే తనకు స్ఫూర్తి అంటూ రాసుకొచ్చారు. సమ క్క సారక్కలు.. మొక్కవోని ధైర్యంతో ముందుకు రుకుతున్న ఐలమ్మలని పేర్కొన్నారు. అలుపెరగని పోరాటం చేస్తున్న రుద్రమ్మలన్నారు. మీ స్ఫూర్తికి సెల్యూట్ చేస్తున్నానని పేర్కొన్నారు. మెరుగైన తెలంగాణ కోసం సోదరుడిగా మీ పోరాటానికి అండగా ఉంటానని ట్వీట్ చేశారు.

### అబద్ధానికి అంగీ.. లాగు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం

విజయోత్సవాలు దేనికి చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ కేటీఆర్ ప్రశ్నించారు. సిగ్గు లేదా జీడిగింజా అంటే.. నల్లగున్న నా కేం సిగ్గు అన్నదంట అనేచందంగా కాంగ్రెస్ సర్కార్ తీరు ఉందని ఫైరయ్యారు. రైతు భరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టారని, పంటల కొనుగోళ్లకు శఠగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు 500 బోనస్ ఎగ్గొట్టిందని ఆరోపించారు. దిలావర్‌పూ ర్‌లో దమ నకాండ సృష్టించి, రామన్నపేటను రావణకాష్టం చేసి లగ చర్ల రైతులను జైలుపాలు చేసి అల్లుడి కళ్లలో ఆనందం చూ సినందుకా అని నిలదీశారు. అబద్ధానికి అంగీ, లాగు తొడి గితే అది కాంగ్రెస్ సర్కార్ అంటూ విమర్శించారు.

### కమలం, కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నాయ్

రాజకీయ లబ్ధి కోసం కమలం, కాంగ్రెస్ నేతలు కలిసి కట్టుగా పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ విమర్శించారు. ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరు మెదపరని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ చేతి లో కమలం జాగ్రత్తగా ఉందంటూ ఎద్దేవా చేశారు. చీకటి రాజకీయ ప్రయోజనాల కోసం 'చేతి' కలుపుతూ చోటేభా య్ కోసం కలిసి పని చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదగాలని, అంతా కలసికట్టుగా పనిచేయాలని ప్రధాని మోదీ ఆ పార్టీ ఎంపీ లకు సూచించిన విషయం తెలిసిందే. ప్రధాని వ్యాఖ్యలపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'కలిసికట్టుగానే పని చేస్తున్నారు మీ కమలంనేతలు. కాంగ్రెస్ నేతలతో కలిసిపో యి మరీ పని చేస్తున్నారు. చోటేభాయ్ కు వ్యూహకర్తగా.. కాంగ్రెస్ కట్టర్ కార్యకర్తలుగా విశ్రమించకుండా పని చేస్తున్నారు. చీకటి రాజకీయ ప్రయోజనాల కోసం 'చేతి' కలుపుతూ చోటే భాయ్ కోసం కలిసి పని చేస్తున్నారు. ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరుమెదపరు. రేవంత్ మీద ఈగ వాలకుండా కాపాడుకుంటారు. హైడ్రా మంచిదంటా రు, మూసి కావాలంటారు, ఏమన్నా అంటే నిద్ర నటిస్తారు. పిల్లలు చనిపోయినా, రైతు గుండె పగిలినా, గిరిజనులను చెరపట్టినా.. చప్పట్లు కొడతారు. తెలంగాణలో వారి చేతిలో నే కమలం ఉ ంది.. జాగ్రత్తగా.. భద్రంగా!' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# మూసీ ప్రాజెక్టుతో రియల్ ఎస్టేట్ : హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 28 :** ప్రజలు, పార్లమెంటును సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ మంత్రి రేవంత్ రెడ్డే అని తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి సంతకంతోనే పార్లమెంటుకు సమాధానం వెళ్తుందని పేర్కొన్నారు. అంటే ఆయనకు తెలిసి కూడా కేంద్రానికి తప్పుడు సమాచారం అందించారని మండిపడ్డారు. కొత్తగా ఇండ్లను కూల్చబో మని అంటున్నారని.. మరి కూల్చిన వాటి సంగతేంటని ప్రశ్నించారు. వాళ్లు అనుభవించిన క్షోభ సంగతి ఏంటని నిలదీశారు. హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూల్చారని హరీశ్‌రావు తెలిపారు. చిన్న పాప పుస్తకాలు తెచ్చుకుంటా అంటే ఊరుకోకుండా.. ఇండ్లు కూల్చేశారని.. దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. పరిహారం ఇచ్చినా సరే వారు పడిన బాధ పోదని అన్నారు. కట్టుబట్టలతో ఇండ్ల నుంచి బయటకు గెంటేశారని.. మూసీ విషయంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. కూలిన ఇండ్లకు నష్టపరి హారం ఎలా చెల్లిస్తావని ప్రశ్నించారు. దుందుడుకు చర్యల తో పేదల ఉసురు తీసుకుంటున్నావని సీఎం రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు. రాష్ట్రం పరువు తీస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. 280 కుటుంబా ల ఇండ్లను కూల్చేసినమని అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఓల్డ్ మలక్‌పేట శంకర్‌నగర్‌లో ఒక ఇంట్లో 16 కుటుంబాలు ఉంటున్నాయని తెలిపారు. ఆ ఇల్లు కూల్చేసి, కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తే వా ళ్లు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. మానవత్వంతో ఇం డ్లు ఇస్తున్నామని పార్లమెంటుకు చెప్పారని.. మానవత్వంతో కాదు.. హక్కుగా ఇవ్వాలని చెప్పారు. ఇల్లు పొందడం నిర్వాసితుల రాజ్యాంగ హక్కు అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని బలి దేవత అన్నాడని.. ఇప్పుడు తల్లి అంటున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. నిజంగా ఆమె మీద గౌరవం ఉంటే సోనియా గాంధీ తెచ్చిన భూసేకరణ చట్టం 2013ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మూసీ బాధితులకు పరిహారం విషయంలో పార్లమెంటుకు చెప్పిన అంశాలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. ఎక్కడికి రావాలో ముఖ్యమంత్రి చెప్పాలని సవాలు విసిరారు. బుల్డోజర్ ఎక్కించి చంపుతా, తొక్కుతా అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాదని హరీశ్‌రావు అన్నారు. దీనికి ఎక్కడికి రావాలన్నా సిద్ధమేనని బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. టీవీ చానల్‌కు వెళ్దామా.. సచివాలయా నికి రావాలా అని అడిగారు. అఖిలపక్ష సమావేశం పెట్టా లని కేటీఆర్ చెప్పారని.. తాను కూడా చెప్పానని గుర్తు చేశారు. అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టలేదని నిలదీశారు. పార్లమెంటును తప్పుదోవ పట్టిస్తున్నావని.. సోనియాగాంధీని తప్పుదోవ పట్టిస్తున్నావని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవానికి తాము వ్యతిరేకం కాదని హరీశ్‌రావు తెలిపారు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. మూ సీ ముసుగులో రాష్ట్ర ప్రభుత్వ నిధులు కొల్లగొట్టడానికి వ్యతిరేకమని చెప్పారు. మూసీ ప్రాజెక్టు ప్రారంభించిందే కేసీఆర్, బీఆర్ఎస్ అని తెలిపారు. అవాసత్వాలు చెప్పడం మీద పార్లమెంటులో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని చెప్పారు. మూసీ పేదల పక్షాన న్యాయస్థానాలకు వెళ్తామని అన్నారు. చట్టం ప్రకారం ఆ పేదలకు సాయం చేసేందుకు కృషి చే స్తామని తెలిపారు. మూసీ పేదల పక్షాన అసెంబ్లీలో కూడా పోరాడతామని స్పష్టం చేశారు. మూసీ బాధితులకు అండగా ఉంటామని.. పోరాటం చేస్తామని తెలిపారు.



### మేనిఫెస్టోలో ప్రగల్భాలు పలికి.. అమలుల్లో మాత్రం శూన్యం

ప్రతి చిన్న గ్రామానికి ప్రైమరీ స్కూల్, ప్రతి రెవెన్యూ గ్రామానికి అప్పర్ ప్రైమరీ స్కూల్, హైస్కూల్ ఏర్పాటు చేస్తామని అభయహస్తం మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రగల్భాలు పలికారని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం కాకముందే జీరో స్కూల్ పేరిట 1,899 స్కూల్‌లు, 10 మందిలోపు విద్యార్థులు 4,314 స్కూళ్లు మొత్తం కలిపి 6,213 స్కూల్స్‌ని శాశ్వతం గా మూసి వేసే ప్రణాళికలో భాగంగానే ఆ స్కూల్లో పనిచేసే 5,741 మంది టీచర్లను బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం 7,289 కోట్లతో మన ఊరు మన బడి, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం సన్న బియ్యంతో పౌష్టిక ఆహారం అందించారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ సర్కారు వచ్చీ రాగానే సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం రద్దు చేయడం, మన ఊరు మన బడి ప్రోగ్రాం కొనసాగించకపోవడం, పురుగులన్నం, విషాహారంతో మధ్యాహ్న భోజనం వల్ల ప్రభుత్వ పాఠశాల పరపతి తగ్గి ఎన్‌రోల్‌మెంట్ తగ్గుతోందని పేర్కొన్నారు. ఒక్క సంవత్సరం లోనే 6,213 ప్రభుత్వ స్కూల్స్ మూత పడే దుస్థితికి రేవంత్ సర్కారు దిగజార్చిందని మండిపడ్డారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కానికి ప్రభుత్వం చర్యలు

### అదనపు కలెక్టర్, ఆర్డీవో స్థాయిల్లో దరఖాస్తుల పరిష్కారం

### భూపరిపాలన విభాగం మార్గదర్శకాలు జారీ

### సర్క్యులర్ జారీచచేసిన నవీన్ మిట్టల్

**హైదరాబాద్, నవంబర్ 28 :** ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో పరిష్కారం కావాల్సిన ధరణి సమస్యల కోసం సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ సర్క్యులర్ జారీ చేశారు. ధరణి కమిటీ సూచనల మేరకు మార్గదర్శకాలను జారీ చేసినట్లు భూపరిపాలన విభాగం చీఫ్ కమిషనర్ వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన సీసీఎల్ఏ ఇచ్చిన సర్క్యులర్‌కు లోబడి ఈ సమస్యలను పరిష్కారం చేయాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ స్థాయిలో మ్యూటేషన్, పట్టాదార్ పాస్ బుక్స్, నాలా కన్వర్షన్, పట్టాదారు పాస్ పుస్తకంలో సవరణలు తదితరాలు ఉన్నట్లు వివరించారు. అందులో పట్టాదారు పాస్ పుస్తకంలో పేరు మార్చేటప్పుడు కచ్చితంగా మార్గదర్శకాలను అనుసరించాలన్నారు. తహసీల్దార్ దరఖాస్తులను పరిశీలన చేసి ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అదేవిధంగా ఎమ్మార్వో దగ్గర నుంచి వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అదనపు కలెక్టర్‌కు ఆర్డీవో అప్‌లోడ్ చేయాలని సూచించారు. తహసీల్దార్, ఆర్డీవోల పరిశీలన తరువాత తనకు వచ్చిన ధరఖాస్తులను సంపూర్ణంగా పరిశీలించి ఆమోదం తెలియచేయడంకాని, తిరస్కరించడం కానీ చేయాలని స్పష్టం చేశారు. అయితే దరఖాస్తు తిరస్కరణ చేసినట్లయితే ఏ కారణం చేత చేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. ఆర్డీవో స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలకు సంబంధించిన పెండింగ్ నాళా, డిజిటల్ సైన్ తదితర వాటిని పరిష్కారం చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆ సర్క్యులర్‌లో అధికారులకు సూచించారు.

# తెలంగాణపై తుపాన్ ఎఫెక్ట్

### రాష్ట్రంలో 3 రోజులు భారీ వర్షాలు..!

### పలు జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు

**హైదరాబాద్, నవంబర్ 28 :** తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. నేటినుంచి పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. నైరుతి బంగాళా ఖాతంలోని తీవ్రవాయుగుండం నెమ్మదిగా కదులుతుంది. గడిచిన 6 గంటల్లో గంటకు 2 కిమీ వేగంతో కదులుతుందని ఐఎండీ తెలిపింది. చెన్నైకి 480 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాగల 12 గంటల్లో శ్రీలంక తీరాన్ని దాటి ఉత్తర-వాయువ్య దిశగా పయనమవుతుందని అంచనా వేసింది. ఉదయంలోపు తుపానుగా మారే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. శనివారం (నవంబర్ 30వ తేదీ) ఉదయం ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల సమీపంలో కారైకాల్ మరియు మహాబలిపురం మధ్య తీవ్ర వాయుగుండంగా తీరం దాటే అవకాశం ఉందని తాజా బులెటిన్‌లో పేర్కొంది. ఈ ప్రభావంతో 3 రోజులు ఏపీలోని దక్షిణకో స్తాలో అక్కడక్కడ భారీ వర్షాలు,రాయలసీమలో శుక్ర,శనివారాల్లోఅక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలినచోట్ల విస్తారంగా తేలికపాటి-మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. శనివారం దక్షిణకోస్తా,రాయలసీమలో కొన్నిచోట్ల భారీ-అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మరోవైపు తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. నవంబర్ 30వ తేదీన కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. డిసెంబర్ 1వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.



# నేడు దీక్షా దివస్

### తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

### అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు

**హైదరాబాద్,నవంబర్ 28 :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ గొప్ప నాయకుడు కేసీఆర్ అని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించే కార్యక్రమం ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, దీక్ష దివస్ హైదరాబాద్ జిల్లా ఇంచార్జి ఇంచార్జి పొన్నాల లక్ష్మయ్య, సికింద్రాబాద్, అంబర్ పేట, ముషీరాబాద్ ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాజీమంత్రులు శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, నాంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాల ఇంచార్జిలు ఆనంద్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష తెలంగాణా ఉద్యమాన్ని కీలకమలుపు తిప్పిందని చెప్పారు. తెలంగాణ ప్రాంతంలోని అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ రాష్ట్రం రావాలి.. తెలంగాణ రాష్ట్రం కావాలని నినదించడం జరిగిందని గుర్తు చేశారు. అటువంటి దీక్షా దివస్‌ను అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని అన్ని నియోజకవర్గాల నుండి బైక్‌లపై ర్యాలీగా బసవ తారకం హాస్పిటల్ సర్కిల్ వరకు చేరుకుంటారని, అక్కడి నుండి పాదయాత్రగా తెలంగాణ భవన్‌కు చేరుకోనున్నట్లు చెప్పారు. తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు, కేసీఆర్ ఉద్యమ నేపథ్యాన్ని వివరించేలా ప్రత్యేకంగా రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించడం జరుగుతుందని, అనంతరం సభ నిర్వహణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

# ఇథనాల్ కంపెనీకి నా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదు

### మాజీ మంత్రి తలసాని

**హైదరాబాద్, నవంబర్ 28 :** నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ప్రతిపాదించిన ఇథనాల్ కంపెనీకి, తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తమకు వాటాలున్నాయని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షుడు అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు వాటాలున్నాయని నిరూపిస్తే వాళ్లకే రాసిస్తానని చెప్పారు. ఇథనాల్ కంపెనీ వద్దని అక్కడి గ్రామస్తులు ధర్నాలు చేస్తున్నారని, దానిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాజమండ్రి దగ్గర ఒక డిస్టిలరీస్ కంపెనీలో 8 మంది డైరెక్టర్లలో ఒకరిగా నా కుమారుడు ఉ న్నారని, 2016లోనే దానికి రాజీనామా చేశాడన్నారు. అదే ఏడాది ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఏపీలో ఒప్పందం కుదిరిందని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నారని తెలిపారు. పాత పేపర్ పట్టుకుని తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇథనాల్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. దానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వమే అనుమతి ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమన్నారు. లగచర్లలో కేటీఆర్ కుట్ర చేశారని ప్రభుత్వం ఆరోపణలు చేసిందన్నారు. రాష్ట్రంలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయిందని, రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో వున్నారని చెప్పారు. శు క్రవారం అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహిస్తామని తలసాని చెప్పారు. రేపు ఉదయం నిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు బసవతారకం కేన్సర్ హాస్పిటల్ నుంచి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ దీక్షా దివస్ నిర్వహిస్తామని వెల్లడించారు. వేల మంది గులాబీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
29 నవంబర్
2024





# మహా ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్!?

**బీజేపీ వద్దే కీలక మంత్రి పదవులు!**

**శివసేనకు 12 మందికి మంత్రి పదవులు**

**అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9మంత్రి పదవులు**



ముంబై, నవంబర్ 28 : మహారాష్ట్ర ముఖ్యమంత్రి పీఠంపై స్పష్టత వచ్చినట్లు తెలిసింది. బీజేపీ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ అధిష్ఠానం ఈ మేరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో పాటు ఎన్డీఏ పక్షాలకు స్పష్టతనిచ్చినట్టు తెలుస్తున్నది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇక ముఖ్యమంత్రితోపాటు సగానికిపైగా మంత్రి పదవులను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలిసింది. మహారాష్ట్రలో సీఎంతో సహా అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది. ఇందులో షిండే నేతృత్వంలోని శివసేనకు 12, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9 మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో షిండే వర్గానికి మూడు కీలక మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, జలవనరులు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. కాగా, ఈ విషయంలో బుధవారం శివసేన నేత ఏక్ నాథ్ షిండే కొంత స్పష్టతనిచ్చారు. మహాయుతి కూటమి నుంచి ఎవరిని సీఎంగా ఎంపిక చేయాలనే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కి కూటమి నేతలు అప్పగించారు. ప్రధాని మోదీ నిర్ణయమే ఫైనల్ అని, ఆ నిర్ణయాన్ని తామంతా అంగీకరిస్తామని ఏక్ నాథ్ షిండే చెప్పారు. ముంబైలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏక్ నాథ్ షిండే మాట్లాడుతూ ప్రధాని మోదీ తమ కుటుంబ పెద్ద అని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ నాయకత్వం తనను అడ్డంకిగా భావించరాదని ఆయన అన్నారు. తన వల్ల మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు ఏదైనా సమస్య వస్తుందని ఎలాంటి సందేహం పెట్టుకోవద్దని, మీరు ఏ నిర్ణయం తీసుకున్నా ఆ నిర్ణయం తనకు ఆమోదయోగ్యమేనని ప్రధానికి చెప్పానని షిండే వెల్లడించారు. "నన్ను అడ్డంకిగా చూడొద్దని ప్రధాని మోదీకి, అమిత్ షాకు చెప్పాను. వారు ఏ నిర్ణయం తీసుకున్నా నేను కట్టుబడి ఉంటాను" అని చెప్పారు. మహారాష్ట్ర సీఎం పదవికి సంబంధించి బీజేపీ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తమ పార్టీ మద్దతు ఇస్తుందని షిండే చెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్ణయానికి తను, శివసేన కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. తాను సామాన్యుడిగానే పనిచేశానని, తనను తాను ఎప్పుడూ ముఖ్యమంత్రిగా భావించలేదని షిండే అన్నారు. తాను నిరుపేద కుటుంబం నుంచి వచ్చానని, రాష్ట్ర ప్రజల బాధలు, కష్టాలను అర్థం చేసుకోగలనని, వారి కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని చెప్పారు. ఒక సీఎంగా శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరే, ప్రధాని మోదీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించానని చెప్పారు. "గత రెండున్నరేళ్లలో నేను చేసిన పనులతో చాలా సంతృప్తిగా ఉన్నాను. నేను కలత చెందే రకం కాదు. ప్రజల కోసం పోరాడే, పోరాడే వ్యక్తిని" అని ఆయన అన్నారు. ఏక్ నాథ్ షిండే బుధవారం మళ్లీ ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధాని మోదీ, అమిత్ షాలతో మహాకూటమి మిత్రపక్షాల సమావేశం కూడా జరగనుంది. కాగా, సీఎం పదవిపై ఏక్ నాథ్ షిండే వైఖరికి మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాన్ కులే కృతజ్ఞతలు తెలిపారు. "ఆయన ఎప్పుడూ కేంద్ర నాయకత్వాన్ని గౌరవించారు. పాటించారు. బీజేపీ కేంద్ర నాయకత్వం ఇచ్చిన ప్రతి సూచనను ఆయన పాటించారు. ఆయన నిజమైన మహాకూటమి నాయకుడిగా వ్యవహరించారు. అందుకు ఆయనకు ధన్యవాదాలు, అభినందనలు" అన్నారు.

# మంచు మాటున మహా కాలుష్యం



ప్రపంచాన్ని పీడిస్తున్న ప్రధాన సమస్య వాయు కాలుష్యం. మన దేశంలోని అనేక పట్టణాలు ప్రాంతాలు వాయుకాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి. ఆంధ్రా కాశ్మీర్‌గా కనువిందు చేసే చింతపల్లి, లంబసింగి ప్రాంతాలు దట్టమైన పొగమంచు పొరలచాటున కనిపించే అందమైన పర్వతాలు, లోయలు కాశ్మీర్‌ను తలపిస్తాయి. ఆహ్లాదకరంగా కనిపించే దట్టమైన పొగమంచు మాటున కనిపించని కాలుష్యం కాచుకొని వుంటోంది. అటు కాలుష్యం? ఇటు పొగమంచుతో దేశంలోని చాలా నగరాలు ఢిల్లీ బాటలో పయనిస్తున్నాయి. వాహనాలు, పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యంతో నగరాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. దేశంలోని మహానగరాల గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడానికి నిర్దిష్ట ప్రణాళికలు లేవు. పెరుగుతున్న చలి తీవ్రత, పొగమంచుకు వాయు కాలుష్యం తోడై? మరింత ప్రమాదకరంగా మారుతున్నది. రాబోయే రోజులలో చలి తీవ్రత మరింత పెరుగుతుందని, సాధారణం కంటే అధికంగా వుంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీ? కాలుష్య కోరల్లో విలవిలలాడుతోంది. వాతావరణ కాలుష్యం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ప్రతి యేటా 70 లక్షల మందికి పైగా మరణిస్తున్నారని, ఈ సంఖ్య భారత్‌లో 16 లక్షలకు పైగా వుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. వాయు కాలుష్యం నేరుగా వయస్సుపైనా ప్రభావం చూపుతోందని మరో అధ్యయనం చెబుతోంది. చలి తీవ్రత క్రమేపీ పెరిగి, ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవిస్తున్నాయి. ఇది కేవలం అసౌకర్యానికి సంబంధించిన విషయం కాదు. మానవ ఆరోగ్యానికి వినాశకరమైన పరిణామాలను కలిగించే అంశంగా చూడాలి. గాలిలో పెరిగిన కాలుష్యం? అనారోగ్యానికి కారణమౌతోంది. ప్రత్యేకించి వృద్ధులు, చిన్నపిల్లలు, ఇప్పటికే శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి ఇది మరింత ప్రమాదకరం. జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఇన్ఫ్లూయెంజా లక్షణాలు వుంటాయని, తగిన జాగ్రత్తలు అవసరమని వైద్యులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, శ్వాస సంబంధిత ఇబ్బందులున్నవారు ఈ సీజన్‌లో జాగ్రత్తగా వుండాలని వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరిస్తోంది. గాలి కాలుష్యంవల్ల న్యుమోనియా కేసులు పెరుగుతున్నాయని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'చలి అనేది శారీరక సమస్య మాత్రమే కాదు, మానసిక, శారీరక భావోద్వేగ సమస్య కూడా' అంటారో మానసిక శాస్త్రవేత్త. మంచు దుప్పటి కప్పుకున్న ప్రకృతి రమణీయంగా, ఆహ్లాదకరంగానే వుంటుంది. దాని వెనుక పొంచివున్న కాలుష్యం, పొగమంచు, చలి తీవ్రత మనిషికే కాదు, జంతువులకు కూడా ముప్పుగా పరిణమిస్తోంది. దీన్ని ఈ రుతువులో వచ్చే చిన్న సమస్యగా కాకుండా? ప్రజల ఆరోగ్య సమస్యగా భావించి, ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలి.

# అదుపుతప్పిన బస్సు బోల్తా


**60 మంది విద్యార్థులకు గాయాలు**

బెంగళూరు, నవంబర్ 28 : స్కూల్ విద్యార్థులను విహార యాత్రకు తీసుకెళ్లిన ఓ బస్సు అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో 60 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లిన బస్సు నిదానంగా ఒకవైపు ఒరిగిపోవడంతో విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారని, లేదంటే మరింత ఘోరం జరిగేదని బాధిత విద్యార్థులు చెబుతున్నారు. కర్ణాటకలోని ఓ పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులను ఉపాధ్యాయులు గురువారం ఉదయం హంపి, విజయపురలకు విహారయాత్రకు తీసుకెళ్లారు. బస్సు కొప్పాల్‌లోని గంగావతి సమీపానికి చేరుకోగానే బోల్తా పడింది. ప్రమాదంలో బస్సులో ఉన్న విద్యార్థులతోపాటు ఏడుగురు ఉపాధ్యాయులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అక్కడ 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

**చట్టాన్ని రూపొందించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం**

**చట్టాన్ని ఆమోదించింది ఆస్ట్రేలియా సెనేట్**



న్యూఢిల్లీ, నవంబర్ 28 : చిన్నపిల్లలకు సోషల్ మీడియా వాడకాన్ని నిషేధిస్తూ ఆస్ట్రేలియా సెనేట్ గురువారం ఒక చట్టాన్ని ఆమోదించింది, ప్రపంచంలో ఇటువంటి చట్టాన్ని కలిగి ఉన్న మొదటి దేశంగా నిలిచింది. ఆస్ట్రేలియా సెనేట్ లో ఈ బిల్లుకు 34 ఓట్లు అనుకూలంగా, 19 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి. అంతకుముందు ప్రతినిధుల సభలో ఈ బిల్లుకు అనుకూలంగా 102 ఓట్లు, వ్యతిరేకంగా 13 ఓట్లు వచ్చాయి. సెనేట్ లో ప్రతిపక్షాలు చేసిన సవరణలకు సభ ఇంకా ఆమోదం తెలపలేదు. కానీ అవి పాస్ అవుతాయని ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించినందున ఇది లాంఛనప్రాయమేనని తెలుస్తోంది.టిక్ టాక్, ఫేస్ బుక్, స్నాప్ చాట్, రెడ్డిట్, ఎక్స్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా (%ంశీఙఖుశ్రీ ఎవఎఖు%) ప్లాట్ ఫామ్ లను 16 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు వాడకూడదని ఈ చట్టం నిర్దేశిస్తుంది. 16 ఏళ్ల లోపు పిల్లలు ఈ వెబ్ సైట్ లలో ఖాతాలు కలిగి ఉండకుండా నిరోధించడంలో విఫలమైతే 33 మిలియన్ల అమెరికన్ డాలర్ల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ప్రైవసీ అడ్వకేట్లు, కొన్ని బాలల హక్కుల సంఘాల నుంచి ఈ నిషేధానికి వ్యతిరేకత ఎదురైనప్పటికీ 77 శాతం మంది ఈ చట్టాన్ని కోరుకున్నారని తాజా సర్వేలో వెల్లడైంది. దేశంలోని అతిపెద్ద వార్తాపత్రిక ప్రచురణకర్త రూపర్ట్ ముర్డోక్ కు చెందిన న్యూస్ కార్ప్ నేతృత్వంలో ఆస్ట్రేలియా దేశీయ మీడియా "లెట్ దెమ్ బి కిడ్స్ " అనే ప్రచారంతో నిషేధానికి మద్దతు ఇచ్చింది. ఏదేమైనా, ఈ నిషేధం ప్రధాన మిత్రదేశం యునైటెడ్ స్టేట్స్ తో ఆస్ట్రేలియా సంబంధాలను దెబ్బతీస్తుంది, అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పరిపాలనలో ప్రధాన వ్యక్తి అయిన ఎక్స్ యజమాని ఎలాన్ మస్క్ ఈ నెలలో ఒక పోస్ట్ లో "ఆస్ట్రేలియన్లకు ఇంటర్నెట్ అందుబాటును నియంత్రించడానికి ఇది బ్యాక్ డోర్ మార్గంగా అనిపించింది" అని అన్నారు. అయితే యూట్యూబ్ ను స్కూళ్లలో ఉపయోగిస్తున్నందున నిషేధం నుంచి మినహాయించారు. వయోపరిమితి పరిశీలన పూర్తయ్యే వరకు ఈ చట్టాన్ని వాయిదా వేయాలని కంపెనీలు వాదించాయి. "ఇది గుర్రం ముందు బండి" అని డిజిటల్ ఇండస్ట్రీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ సునీతా బోస్ అన్నారు. "మా వద్ద బిల్లు ఉంది, కానీ ఈ చట్టానికి లోబడి మొత్తం సేవలు ఉపయోగించాల్సిన సరైన పద్ధతుల గురించి ఆస్ట్రేలియా ప్రభుత్వం నుండి మాకు మార్గదర్శకత్వం లేదు" అని బోస్ అన్నారు.

# ఇజ్రాయెల్- హిజ్బొల్లా కాల్పుల విరమణ ఒప్పందం



ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్య 13 నెలల పోరాటానికి తెరపడింది. ఇరు వర్గాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు.ఈ ఒప్పందం బుధవారం నుంచి అమలులోకి వచ్చింది. లెబనాన్‌లో పోరాటాన్ని నిలిపివేసి, 'హిజ్బొల్లా, ఇతర ఉగ్రవాద సంస్థల నుంచి ఇజ్రాయెల్‌ను రక్షించడం' ఈ ఒప్పందం లక్ష్యం అని యుఎస్, ఫ్రాన్స్ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. 'శాశ్వత కాల్పుల విరమణ' లక్ష్యంగా ఈ ఒప్పందం జరిగిందని బైడెన్ ప్రకటించారు. ఒప్పందంలో భాగంగా, 60 రోజులలో హిజ్బొల్లా బ్లూ లైన్ (లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య అనధికారిక సరిహద్దు), లిటాని నదికి (ఉత్తర దిశకు సుమారు 30 కి.మీ దూరం) మధ్య ఉన్న ప్రాంతం నుంచి తన ్గ÷టైర్లను, ఆయుధాలను తొలగిస్తుంది. లెబనాన్ సైన్యం ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకుంటుంది. ఆయుధాలు, సైనిక నిర్మాణాలు తొలగిస్తారు, వాటిని మళ్లీ అక్కడ పునర్నిర్మించకుండా చూసుకుంటాయి. అదే 60 రోజులలో ఇజ్రాయెల్ నెమ్మదిగా తన దళాలను, పౌరులను అక్కడి నుంచి ఉపసంహరించుకుంటుంది. సరిహద్దుకు ఇరువైపులా ఉన్న ప్రజలు తమ ఇళ్లకు తిరిగి రావడానికి ఇది వీలు కల్పిస్తుందని బైడెన్ చెప్పారు.అమెరికా అధికారి ప్రకారం.. దక్షిణాన హిజ్బొల్లా స్థానంలో ఐదు వేల మందితో కూడ ీన లెబనాన్ దళాలను మోహరించడం ఈ ఒప్పందంలో ఉంది. అయితే, దీని గురించిన దోళనలు ఉన్నాయి. లెబనాన్ సైన్యం కాల్పుల విరమణను ఎలా అమలు చేస్తుంది? అవసరమైతే అది హిజ్బొల్లాతో తలపడుతుందా? ఇది బలమైన మత, జాతి సమూహ విభేదాలున్న దేశంలో పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. అయితే, ఒప్పందం ప్రకారం బాధ్యత లను పూర్తిగా నెరవేర్చడానికి తమ వద్ద తగినంత నిధులు, సిబ్బంది, సామగ్రి లేవని లెబనాన్ సైన్యం పేర్కొంది. కాగా, మిత్రదేశాల సహాయంతో లెబనాన్‌కు ఈ సమస్య నుంచి సడలింపు దొరకవచ్చు. హిజ్బొల్లా ప్రస్తుతం బలహీనంగా ఉందని చాలామంది పాశ్చాత్య అధికారులు అంటున్నారు. మొత్తం దేశంపై నియంత్రణను తిరిగి పొందడానికి లెబనాన్ ప్రభుత్వానికి ఇది అవకాశంగా మారింది.ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 1701పై ఆధారపడి ఈ ఒప్పందం జరిగింది. ఇదే 2006లో ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్యన జరిగిన యుద్ధాన్ని ముగించింది. 1701 తీర్మానం ప్రకారం, లిటాని నదికి దక్షిణాన ఉన్న ప్రాంతంలో లెబనీస్ ప్రభుత్వ, యూఎన్ శాంతి పరిరక్షక దళం (యునిఫిల్) మినహా ఎలాంటి సాయుధ గ్రూపులు లేదా ఆయుధాలు ఉండకూడదు. అయితే, ఈ నిబంధనలను ఉల్లంఘించారని ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. హిజ్బొల్లా అక్కడ మౌలిక సదుపాయాలను నిర్మించిందని ఇజ్రాయెల్ వాదిస్తోంది. తమ భూభాగంపై సైనిక విమానాలు తీసుకొచ్చి ఇజ్రాయెల్ తీర్మానాన్ని ఉల్లంఘించిందని లెబనాన్ అంటోంది. ఈసారి ఉల్లంఘనలను గుర్తించడానికి యునిఫిల్, లెబనాన్, ఇజ్రాయెల్‌లతో కూడిన ప్రస్తుత పర్యవేక్షణ వ్యవస్థలో అమెరికా, ఫ్రాన్స్ చేరుతాయని యుఎస్ అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు, అమెరికా మద్దతుతో లెబనాన్‌లో స్వేచ్ఛగా సైనిక చర్య తీసుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని ప్రధాని నెతన్యాహు అన్నారు. ' ఒప్పందాన్ని ఉల్లంఘించి, హిజ్బొల్లా ఆయుధాలు పొందడానికి ప్రయత్నిస్తే.. మేం దాడి చేస్తాం. సరిహద్దుల్లో ఉగ్రవాద కేంద్రాలను పునర్నిర్మిస్తే దాడులు చేస్తాం. అది రాకెట్లను ప్రయోగించినా, సొరంగాలు తవ్వినా, రాకెట్లతో ట్రక్కులను తీసుకువచ్చినా దాడి చేస్తాం' అని ఆయన అన్నారు. 'హిజ్బొల్లా లేదా మరెవరైనా ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇజ్రాయెల్‌కు ముప్పు తలబెడితే అంతర్జాతీయ చట్టం ప్రకారం తనను తాను రక్షించుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉంది' అని బైడెన్ మీడియా ప్రతినిధులతో చెప్పారు. ఈ ఒప్పందం లెబనాన్ సార్వభౌమత్వాన్ని గౌరవిస్తుందని కూడా ఆయన అన్నారు.

# మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

**ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపకల్పన**

**గద్దెల ప్రాంగణం విస్తరణకు చర్యలు**

**రహదారుల అభివృద్ధికి ప్రణాళిక**

**రూ.17.50 కోట్లు కేటాయింపుకు అడుగులు**

**గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు సుముఖత**

**మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం**



హైదరాబాద్,నవంబర్ 28 : మేడారం.. ఎన్నో ప్రత్యేకతలు కలిగిన వన దేవతల క్షేత్రం. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో వనం కిక్కిరిసిపోతుంది. ఇటీవల నిత్యం వేలాది మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపొందిచనుంది. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడారం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని నిర్ణయించింది. నాలుగు దశాబ్దాల కిందట దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణమే ఇప్పటికీ అందుబాటులో ఉంది. జాతరకు ముందు అప్పుడప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. కానీ శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. గద్దెల ప్రాంగణం వద్ద ఎలాంటి మార్పులు చేయకపోవడంతో.. జాతర సమయంలో భక్తుల నియంత్రణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు రూ.3.50 కోట్లు మంజూరు చేసి.. పనులు చేపట్టారు.తాజాగా.. వనదేవతల గద్దెల ప్రాంగణంలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందినట్లు అధికారులు చెబుతున్నారు. సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొనేందుకు పస్రా, చింతల్, కొండాయి, తాడ్వాయి మీదుగా మేడారంలో ప్రవేశించి.. గద్దెల ప్రాంగణానికి చేరుకొనేందుకు వీలుగా రోడ్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.అమ్మవార్ల గద్దెల ప్రాంగణానికి చేరుకున్న తర్వాత.. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విశ్రాంతి, ప్రశాంత దర్శనం రెండో ప్రాధాన్యతగా పనులు చేపట్టనున్నారు.దాదాపు ఎకరం స్థలంలో దేవతల గద్దెలు, ప్రాంగణం ఉంది. దీంతో భక్తుల దర్శనానికి గంటలకొద్దీ సమయం పడుతోంది. రాబోయే రోజుల్లో అన్నిరకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. అయితే.. హడావుడిగా కాకుండా ప్రణాళికబద్ధంగా నిర్మించేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధమవుతోంది. .మేడారం అభివృద్ధిపై మంత్రి సీతక్క స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇటీవల అధికారులతో సమీక్షించారు. గద్దెల ప్రాంగణం, మేడారం రోడ్ల విస్తరణకు శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. దేవతల దర్శనం, సౌకర్యాల కల్పనతో మేడారానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. మంత్రి సీతక్క ఆదేశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రైవేటు ఏజెన్సీ సేవలను వినియోగించుకోవాలని దేవాదాయశాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపారు. వాటికి అనుమతి రాగానే మాస్టర్ ప్లాన్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
29 నవంబర్
2024



# షమీని నిరంతరం పర్యవేక్షిస్తోన్న
# బీసీసీఐ వైద్యబృందం



టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) డెడ్ లైన్ విధించినట్లు తెలుస్తోంది. చీలమండ గాయంతో ఏడాది పాటు ఆటకు దూరంగా ఉన్న షమీ.. ఇటీవలే రంజీ ట్రోఫీతో పునరాగమనం చేశాడు. ప్రస్తుతం సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఆడుతున్నాడు. ఈ రెండు టోర్నీల్లో షమీ మెరుగైన ప్రదర్శన చేయడంతో టీమిండియాలోకి పునరాగమనం చేస్తాడని అంతా అనుకున్నారు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ రెండో టెస్ట్ లేదా మూడో టెస్ట్‌కు షమీ అందుబాటులోకి వస్తాడని కూడా వార్తలు వచ్చాయి. కానీ షమీకి బీసీసీఐ రెండు కండీషన్స్ పెట్టిందని, డెడ్‌లైన్‌లోగా వాటిని అందుకుంటేనే అతను ఆసీస్ పర్యటకు వెళ్తాడని మరో ప్రచారం తెరపైకి వచ్చింది. ప్రస్తుతం షమీ అధిక బరువు ఉన్నాడని, అతను ఆసీస్ పర్యటనకు వెళ్లాలంటే బరువు తగ్గాలని, పూర్తి ఫిట్‌నెస్ సాధించాలని ఓ బీసీసీఐ అధికారి తెలిపాడు. 'బీసీసీఐ వైద్యబృందం నిరంతరం మహమ్మద్ షమీని పర్యవేక్షిస్తోంది. అతను ఎలా బౌలింగ్ చేస్తున్నాడనే విషయాన్ని గమనిస్తోంది. మెడికల్ టీమ్ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్(ఎన్ఓసీ) వస్తేనే షమీ రీఎంట్రీపై బీసీసీఐ ఓ నిర్ణయానికి రానుంది. రంజీ ట్రోఫీతో పాటు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో షమీ బౌలింగ్‌పై బీసీసీఐ ఫోకస్ పెట్టింది. కానీ టీ20ల్లో నాలుగు ఓవర్ల స్పెల్ కాబట్టి అతని ఫిట్‌నెస్‌పై తుది నిర్ణయం తీసుకునే అవకాశం లేదు. అతడు టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వాలంటే రెండు విషయాల్లో పాస్ అవ్వాల్సిందే. డిసెంబర్ రెండో వారం లోపే ఆ టెస్ట్‌లను క్లియర్ చేయాలి. ప్రస్తుతం షమీ అధిక బరువుతో ఉన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లాలంటే అతను బరువు తగ్గాలి. పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధించాలి. వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఉంది. ఆ టోర్నీని దృష్టిలో ఉంచుకొని సీనియర్ బౌలర్‌పై ఆందోళన లేకుండా చూడాలి.'అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.



# 28 బంతుల్లోనే
# సెంచరీ బాదేశాడు..!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 మెగా వేలంలో స్టార్ ప్లేయర్స్‌తో పాటు కొంతమంది అనామకులు కూడా అమ్ముడుపోయారు. కానీ కొందరు టాలెంటెడ్ యంగ్‌స్టర్స్‌ను ఫ్రాంచైజీలు పక్కన పెట్టాయి. ఇలా అమ్ముడు పోని ఒక క్రికెటర్ 28 బంతుల్లోనే సెంచరీ కొట్టి.. రికార్డు క్రియేట్ చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 మెగా వేలంలో స్టార్ ప్లేయర్స్‌తో పాటు కొంతమంది అనామకులు కూడా అమ్ముడు-పోయారు. కానీ కొందరు టాలెంటెడ్ యంగ్‌స్టర్స్‌ను ఫ్రాంచైజీలు పక్కన పెట్టాయి. ఇలా అమ్ముడు పోని ఒక క్రికెటర్ 28 బంతుల్లోనే సెంచరీ కొట్టి.. ప్రపంచ రికార్డు క్రియేట్ చేశాడు. అతడు ఎవరో కాదు, 26 ఏళ్ల గుజరాత్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఉర్విత్ పటేల్. సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీలో ఉర్విత్ పటేల్ రెచ్చిపోయాడు. గుజరాత్ తరఫున ఆడుతున్న ఈ యంగ్ బ్యాటర్, త్రిపురపై కేవలం 28 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. టీ20 క్రికెట్‌లో ఓ ఇండియన్ బ్యాటర్‌కు ఇదే ఫాస్టెస్ట్ సెంచరీ. ప్రపంచ క్రికెట్‌లో ఓవరాల్‌గా రెండో ఫాస్టెస్ట్ టీ20 సెంచరీ. అతడు కేవలం ఒక్క బాల్ తేడాతో వరల్డ్ రికార్డ్ మిస్ అయ్యాడు. టీ20లో ఫాస్టెస్ట్ సెంచరీ సాధించిన క్రికెటర్ రికార్డు ఎస్టోనియా క్రికెటర్ సాహిల్ చౌహాన్ పేరుతో ఉంది. అతడు సైప్రస్‌పై కేవలం 27 బంతుల్లోనే శతకం బాదాడు. ఈ లిస్టులో ఉర్విత్ సెకండ్ ప్లేస్‌లో ఉన్నాడు. అయితే ఇండియన్ బ్యాటర్స్‌లో ఉర్విల్ కంటే ముందు ఫాస్టెస్ట్ టీ20 సెంచరీ రికార్డు రిషబ్ పంత్ పేరుతో ఉండేది. అతడు 2018లో హిమాచల్ ప్రదేశ్‌పై 30 బంతుల్లోనే ఈ ఘనత సాధించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా బుధవారం త్రిపురతో జరిగిన గ్రూప్-%దీ% మ్యాచ్‌లో ఉర్విల్ రెచ్చిపోయాడు. ముందు బ్యాటింగ్ చేసిన త్రిపుర, 20 ఓవర్లలో 8 వికెట్లకు 155 స్కోర్ చేసింది. అయితే ఛేజింగ్‌లో ఉర్విల్ ఎదురు దాడికి గుజరాత్ 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 10.2 ఓవర్లలోనే 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇన్నింగ్స్‌లో 35 బంతుల్లో 7 ఫోర్లు 12 సిక్సర్లు కొట్టిన ఉర్విల్, 113 నాటౌట్‌గా నిలిచాడు. అతడి స్ట్రైక్ రేట్ 322 కంటే ఎక్కువ ఉండటం విశేషం. ఉర్విల్‌కు డొమెస్టిక్ టీ20 కెరీర్‌లో ఇదే ఫస్ట్ సెంచరీ. ఐపీఎల్ 2025 వేలంలో రూ. 30 లక్షల బేస్ ప్రైస్‌తో లిస్ట్ అయిన ఉర్విల్ పటేల్‌ను ఎవరూ కొనలేదు. అతడిపై బిడ్ వేసేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపలేదు. అయితే ఆక్షన్ జరిగిన రెండు రోజుల తర్వాత ఆడిన మ్యాచ్‌లో అతడు కసిగా ఆడాడు. తద్వారా తనను లైట్ తీసుకున్న ఫ్రాంచైజీలు తప్పు చేశాయనే మెసేజ్ పంపాడు. గతంలో లిస్ట్ %ూ% క్రికెట్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన రెండో ఇండియన్ క్రికెటర్‌గా ఉర్విల్ రికార్డు క్రియేట్ చేశాడు. సరిగ్గా ఒక సంవత్సరం తర్వాత (నవంబర్ 27న) మళ్లీ టీ20లో ఫాస్టెస్ట్ సెంచరీ కొట్టిన ఇండియన్ బ్యాటర్‌గా నిలిచాడు. గత ఏడాది లిస్ట్ %ూ%లో అతడు 41 బంతుల్లో సెంచరీ చేశాడు. నిన్నటి ఇన్నింగ్స్‌లో మాత్రం 28 బంతుల్లోనే మూడంకెల స్కోర్ అందుకున్నాడు.

# బుమ్రాను ఊరిస్తోన్న
# వరల్డ్ రికార్డ్

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించనున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న బుమ్రాను వరల్డ్ రికార్డ్ ఊరిస్తోంది. మరో వికెట్ తీస్తే ఈ ఏడాది టెస్ట్‌ల్లో 50 వికెట్లు పూర్తి చేసుకోనున్నాడు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి బౌలర్‌గా జస్‌ప్రీత్ బుమ్రా చరిత్రకెక్కనున్నాడు. ప్రస్తుతం బుమ్రా 49 వికెట్లతో కొనసాగుతున్నాడు. ఈ ఏడాది ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లు ఆడిన బుమ్రా 3.04 ఎకానమీతో 49 వికెట్లు తీసాడు. ఇందులో మూడు సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో ఇటీవల ముగిసిన తొలి టెస్ట్‌లో బుమ్రా 8 వికెట్లతో సత్తా చాటాడు. ఈ మ్యాచ్‌కు రోహిత్ శర్మ దూరంగా ఉండటంతో బుమ్రానే భారత జట్టును నడిపించాడు. పిచ్‌ను సరిగ్గా రీడ్ చేసిన బుమ్రా.. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై ఆస్ట్రేలియా బౌలర్లు చెలరేగడంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకే కుప్పకూలింది. అనంతరం భారత బౌలర్లు అసాధారణ ప్రదర్శనతో ఆసీస్ 104 పరుగులకే ఆలౌట్ చేశారు. బుమ్రా ఐదు వికెట్లతో సత్తా చాటగా.. హర్షిత్ రాణా మూడు, సిరాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. 46 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్.. కోహ్లీ, యశస్వి జైస్వాల్ శతకాలతో ఆసీస్ ముందు 534 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. పిచ్ ఫ్లాట్‌గా మారడంతో భారత బ్యాటర్లు చెలరేగారు. అయితే అదే ఫ్లాట్ వికెట్‌పై భారత బౌలర్లు ప్రత్యర్థి బ్యాటర్లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. బుమ్రా, సిరాజ్ మూడేసి వికెట్లతో చెలరేగడంతో ఆసీస్ 238 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని చవిచూసింది. వాషింగ్టన్ సుందర్ రెండు వికెట్లు పడగొట్టగా.. నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా తలో వికెట్ తీసారు. దాంతో ఆసీస్ 295 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఆసీస్ గడ్డపై భారత్‌కు ఇదే అతిపెద్ద విజయం. ఇరు జట్ల మధ్య డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగా రెండో టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో బుమ్రా ఒక్క వికెట్ తీసినా.. ఈ ఏడాది 50 వికెట్ల మైలురాయిని అందుకుంటాడు. ఈ మ్యాచ్‌కు ముందు భారత్.. ఆసీస్ దేశవాళీ టీమ్ ప్రైమ్ మినిస్టర్స్ ఎలెవన్‌తో ప్రాక్టీ మ్యాచ్ ఆడనుంది. నవంబర్ 30న ప్రారంభం కానున్న ఈ వామప్ మ్యాచ్ రెండు రోజుల పాటు జరగనుంది.



# భారత్‌తో రెండో టెస్టుకు ఆస్ట్రేలియా జట్టు

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆరంభ మ్యాచ్‌లో ఘోర పరాజయం చవిచూసిన ఆస్ట్రేలియా రెండో టెస్టుకు జట్టును ప్రకటించింది. ప్యాట్ కమిన్స్ సారథ్యంలో 14 మందితో కూడిన జట్టును వెల్లడించింది. తొలి టెస్టు జట్టుకు ఎంపికైన ఆటగాళ్లతో పాటు అదనంగా ఆల్‌రౌండర్ బ్యూ వెబ్‌స్టర్ ఎంపికయ్యాడు. వెబ్‌స్టర్‌కు తొలిసారి క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) నుంచి పిలుపు దక్కింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా చేతిలో 295 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఓటమిపాలైన విషయం తెలిసిందే. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే భారత్‌తో పాటు ఆసీస్‌కు ఈ సిరీస్ ఎంతో కీలకం. టాస్ ఓడి తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాను 150 పరుగులకే ఆలౌట్ చేసినప్పటికీ.. భారత బౌలర్ల ముందు తమ బ్యాటర్లు నిలవలేక మ్యాచ్‌పై ఆస్ట్రేలియా పట్టు చేజార్చుకుంది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి సెంచరీలు బాదడంలో బౌలర్లు నిస్సహాయంగా కనిపించారు. అయితే పెర్త్ టెస్టులో మిచెల్ మార్ష్ 17 ఓవర్లు బౌలింగ్ చేశాడు. గత మూడేళ్లలో ఓ టెస్టులో మార్ష్ అత్యధిక ఓవర్లు బౌలింగ్ వేయడం ఇదే ప్రథమం. దీంతో మిచెల్ మార్ష్ ఫిట్‌నెస్‌పై ఆందోళన నేపథ్యంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ వెబ్‌స్టర్‌ను ఎంపిక చేసింది. గత రెండు సీజన్లలో వెబ్‌స్టర్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు. సర్ గార్‌ఫీల్డ్ సోబెర్స్ తర్వాత షెఫీల్డ్ షీల్డ్ చరిత్రలో ఓ సీజన్‌లో 900ం పరుగులు, 30 వికెట్లు పడగొట్టినన ప్లేయర్‌గా వెబ్‌స్టర్ నిలిచాడు. కాగా, ప్రధాన పేస్ ఆల్‌రౌండర్ కామెరూన్



గ్రీన్ శస్త్రచికిత్స చేయించుకుని జట్టుకు దూరమవ్వడంతో మిచెల్ మార్ష్‌కు పనిభారం పెరిగిన విషయం తెలిసిందే. అయితే రెండో టెస్టుకు మార్ష్ తుదిజట్టులో కొనసాగే అవకాశం ఉంది. కానీ ఆల్‌రౌండర్‌గా కాకుండా బ్యాటర్‌గా మాత్రమే ఎంపికయ్యే ఛాన్స్ ఉంది. డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగా రెండో టెస్టు ప్రారంభం కానుంది. పింక్ బాల్‌తో జరగనున్న ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది.

**రెండో టెస్టుకు ఎంపికైన ఆస్ట్రేలియా:**

పాట్ కమిన్స్ (కెప్టెన్), స్కాట్ బొలాండ్, అలెక్స్ కేరీ, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖావాజా, మార్నస్ లబుషేన్, నాథన్ లైయన్, మిచెల్ మార్ష్, నాథన్ మెక్‌స్వీనే, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్.

# విలియమ్సన్ సెంచరీ మిస్

గాయం నుంచి కోలుకుని తిరిగొచ్చిన న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ తృటిలో సెంచరీ కోల్పోయాడు. స్వదేశంలో హాగ్లీ ఓవల్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో 93 పరుగుల వద్ద ఔటై శతకాన్ని చేజార్చుకున్నాడు. సెప్టెంబర్‌లో శ్రీలంక పర్యటనలో కేన్ మామ గాయపడిన విషయం తెలిసిందే. దీంతో టీమిండియాతో టెస్టు సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. రెండు నెలల అనంతరం పూర్తిస్థాయిలో కోలుకున్న విలియమ్సన్ ఇంగ్లండ్ సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. విలియమ్సన్ 197 బంతుల్లో 93 పరుగులు చేశాడు. పది బౌండరీలు బాదాడు. అయితే శతకానికి చేరువలో అట్కిన్సన్ వేసిన ఎక్స్‌ట్రా బౌన్స్‌ను అంచనా వేయడంలో విఫలమైన కేన్ బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో క్రాలే చేతికి చిక్కాడు. గత ఆరేళ్లలో టెస్టుల్లో విలియమ్సన్ 90ల్లో ఔటవ్వడం ఇదే ప్రథమం. 2018 తర్వాత తన 13.. 90ం స్కోర్లు శతకాలుగానే మార్చాడు. కాగా, విలియమ్సన్‌తో పాటు కెప్టెన్ టామ్ లాథమ్ (47బీ 54 బంతుల్లో, 6 ఫోర్లు), గ్లెన్ ఫిలిప్స్ (41 బ్యాటింగ్‌బీ 58 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్) రాణించడంతో తొలి రోజు ఆట ముగిసేసరికి న్యూజిలాండ్ 83 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి 319 పరుగులు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన న్యూజిలాండ్ ఆదిలోనే వికెట్ కోల్పోయింది. ఓపెనర్ డెవాన్ కాన్వేను (2బీ 8 బంతుల్లో) అట్కిన్సన్ ఔట్ చేశాడు. మరో ఓపెనర్ టామ్ లాథమ్‌తో కలిసి వన్‌డౌన్‌లో వచ్చిన విలియమ్సన్ ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. టామ్ లాథమ్, రచిన్ రవీంద్ర (34బీ 49 బంతుల్లో, 3 ఫోర్లు), డారిల్ మిచెల్ (19బీ 47 బంతుల్లో)లతో కలిసి వరుసగా అర్ధశతక భాగస్వామ్యాలు నమోదు చేశాడు. కాగా, శతకానికి చేరవలో అట్కిన్సన్



బౌలింగ్‌లో వెనుదిరిగాడు. విలియమ్సన్ ఔటైన కాసేపటికే టామ్ బ్లండెల్ (17బీ 32 బంతుల్లో, 2 ఫోర్లు), నాథన్ స్మిత్ (3బీ 13 బంతుల్లో) కూడా పెవిలియన్‌కు చేరారు. కానీ టెయిలెండర్స్‌తో కలిసి గ్లెన్ ఫిలిప్స్ స్కోరుబోర్డును 300ను దాటించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ నాలుగు వికెట్లు, గస్ అట్కిన్సన్, బ్రిడన్ కార్స్ చెరో రెండు వికెట్లు తీశారు. కాగా, ఇటీవల జరిగిన ఐపీఎల్ వేలంలో కనీస ధర రూ.2 కోట్లతో వచ్చిన కేన్ విలియమ్సన్ అన్‌సోల్డ్‌గా మిగిలిపోయిన విషయం తెలిసిందే.



# ఐపీఎల్ వేలంలో అర్జున్ టెండూల్కర్‌కి
# నిరాశే మిగిలింది

ఐపీఎల్ 2025కి ముందు నిర్వహించిన మెగా ఆక్షన్ ముగిసింది. సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో రెండు రోజుల పాటు జరిగిన వేలంలో 10 ఫ్రాంచైజీలు 182 మంది ప్లేయర్ల కోసం ఏకంగా రూ.639.15 కోట్లు ఖర్చు చేశాయి. ఈ ఆక్షన్‌లో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ అమ్ముడుపోతాడా లేదా అనే సస్పెన్స్ చివరి నిమిషం వరకు కొనసాగింది. ఐపీఎల్ 2025కి ముందు నిర్వహించిన మెగా ఆక్షన్ ముగిసింది. సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో రెండు రోజుల పాటు జరిగిన వేలంలో 10 ఫ్రాంచైజీలు 182 మంది ప్లేయర్ల కోసం ఏకంగా రూ.639.15 కోట్లు ఖర్చు చేశాయి. ఈ ఆక్షన్‌లో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ అమ్ముడుపోతాడా లేదా అనే సస్పెన్స్ చివరి నిమిషం వరకు కొనసాగింది. ఎందుకంటే ఆక్షన్‌కు కొద్ది రోజుల ముందు జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అర్జున్ దారుణంగా ఫెయిలయ్యాడు. ముంబై అర్జున్‌ను బేస్ ధరైన రూ.30 లక్షలకే తిరిగి టీమ్‌లో చేర్చుకుంది. సచిన్ కొడుకు కాబట్టి ఆ గౌరవంతోనే ముంబై అర్జున్‌ను టీమ్‌లోకి తీసుకుందని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. అర్జున్‌తో పాటు, ముంబై ఇండియన్స్ సౌతాఫ్రికా పేసర్ లిజాడ్ విలియమ్స్‌ను రూ.75 లక్షలకు, విగ్నేష్ పుతుర్‌ను రూ.30 లక్షలకు కొనుగోలు చేసి తమ టీమ్‌ను మరింత స్ట్రాంగ్‌గా మార్చుకుంది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News






## పాపం జాన్వి.. ఎంత కష్టం వచ్చిందో..?

బాలీవుడ్ తో పాటు ఇప్పుడు తన ఫోకస్ ని సౌత్ ఇండస్ట్రీ మీద కూడా పెట్టింది జాన్వి కపూర్. సినిమాలో జాన్వి ఉంది అంటే గ్లామర్ పరంగా అదరిపోతుంది అంతే అన్నట్టుగా ఉంది. ముఖ్యంగా జాన్వి కపూర్ రీసెంట్ గా ఎన్టీఆర్ తో కలిసి దేవర సినిమాలో నటించింది. ఆ సినిమాలో తంగం పాత్రలో నటించింది. వర మనసు గెలుచుకోవాలని తంగం చేసే గ్లామర్ షోకి అతనేమో కానీ ఆడియన్స్ మాత్రం ఫిదా అయ్యారు. కొరటాల శివ కూడా జాన్వి గ్లామర్ ని బాగానే వాడుకోవాలని ఫిక్స్ అయ్యి తారక్ తో రెండు డ్యూయెట్స్ ప్లాన్ చేశాడు. దేవరతో జాన్వి టాలీవుడ్ ఎంట్రీ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఇక ఇప్పుడు అమ్మడు తన నెక్స్ట్ సినిమాల మీద ఫోకస్ పెడుతుంది. దేవర 2 తో పాటు ఆర్సీ 16 సినిమాలో ఛాన్స్ పట్టేసింది అమ్మడు. బుచ్చి బాబు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో చరణ్ కి జతగా జాన్వి మరోసారి ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. జాన్వి కపూర్ గ్లామర్ సీక్రెట్ ఏంటన్నది తెలియదు కానీ అమ్మడు అలా కనిపించడానికి చాలా ఇష్టమైన వాటిని దూరం చేస్తుందని తెలుస్తుంది. అంటే మనసుకి తినాలని ఒకవైపు అనిపిస్తున్నా మళ్లీ దీని వల్ల ఏదైనా శరరీ మార్పులు వస్తే కష్టమని తనకు తానుగా వద్దని చెప్పుకోలేక ఎవరైనా సరే వద్దని చెప్పండి అంటూ రాసుకొచ్చింది. కోట్లు కొద్దీ సంపాదించే వారు ఎలా పడితే అలా తింటారు.. ఏది కావాలంటే అది చేస్తారని అనుకుంటారు. కానీ నిజానికి వాళ్లు ఎన్నో రకాల డైట్ ప్లాన్ ఫాలో అయితేనే తెర మీద అంత అందంగా కనిపిస్తారు. అది కేవలం డబ్బు ఉన్న వాళ్లకే అని కాదు. సరైన క్రమపద్ధతిలో డైట్ ఫాలో అవ్వడం వల్లే అలా కనిపిస్తారు. ఐతే కొందరు తమ కోరికలను నిగ్రహించుకోలేక ఏది పడితే అది తినేసి శరీరంలో మార్పులకు కారణమవుతారు. మరి జాన్వి ఐస్ క్రీం ఎందుకు తినకూడదు అనుకుందో కానీ ఎవరైనా ఆపమంటే మాత్రం ఆపేస్తా అన్నట్టుగా చెప్పుకొచ్చింది.

## శ్రీలీల అన్‌స్టాపబుల్ శారీ లుక్



టాలీవుడ్‌లో బిజీయెస్ట్ హీరోయిన్లలో ఒకరైన శ్రీలీల వరుస ప్రాజెక్ట్‌లతో దూసుకుపోతోంది. అయితే తన బిజీ షెడ్యూళ్లకు బ్రేక్ ఇచ్చి ఆహా టాక్ షో %-%అన్‌స్టాపబుల్ విత్ %చీదీఖ-%లో శ్రీలీల ప్రత్యేక అతిథిగా కనిపించింది. ఈ ఎపిసోడ్‌లో తనతో పాటు నవీన్ పోలిశెట్టి కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం అన్ స్టాపబుల్ షో షూటింగ్ జరుగుతోంది.

షూటింగ్ స్పాట్ నుంచి బయటకు వచ్చిన ఫోటోగ్రాఫ్స్ లో శ్రీలీల ఎర్ర చీర లుక్ ఆకట్టుకుంది. ఈ తెలుగు భామ ఫ్యాషన్ సెన్స్ ఇప్పుడు హాట్ టాపిగ్గా మారింది. చోకర్, పొడవాటి చెవిపోగులు, కంకణాలతో శ్రీలీల అద్భుతంగా కనిపించింది. ఎంపిక చేసుకున్న ఎరుపు రంగు చీరకు తగ్గట్టే కాంబినేషన్ బ్లౌజ్ శ్రీలీల అందాన్ని మరింతగా పెంచింది.

బాలయ్య షోలో శ్రీలీల ప్రత్యేక ఆకర్షణగా కనిపించింది. బ్లాక్ బస్టర్ భగవంత్ కేసరిలో శ్రీలీల నటసింహంతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడిలా ఈ షోకి హాజరు కావడం ఎగ్జయిట్ చేస్తోంది. నవీన్ - బాలకృష్ణలతో పాటు శ్రీలీల అప్పియరెన్స్ ఎపిసోడ్ కి పెద్ద ప్లస్ కానుంది. ఇప్పటికే విడుదలైన ప్రోమో ఆకట్టుకుంది.

శ్రీలీల ఇటీవలే %-%పుష్ప- 2%-%లో %-%కిస్సిక్%-% లిరికల్ సాంగ్‌లో అద్భుతంగా కనిపించింది. ఈ పాటు 5కోట్లు పైగా వీక్షణలతో వైరల్ గా దూసుకెళ్లింది. ఈ పాటలో నర్తించినందుకు శ్రీలీల భారీ పారితోషికం అందుకుందన్న టాక్ కూడా ఉంది. %-%ఊ అంటావా..%-% పాట కోసం సమంతకు 5కోట్లు ఆఫర్ చేయగా, శ్రీలీలకు కిస్సిక్ కోసం 2కోట్ల వరకూ పారితోషికంగా చెల్లించారని గుసగుసలు వినిపిస్తున్నాయి.



## నేను రిచ్‌గా చనిపోవాలని అనుకోను : తాప్సి

సౌత్‌లో హీరోయిన్‌గా పరిచయం అయ్యి ప్రస్తుతం బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించుకుని వరుసగా సినిమాలు చేస్తున్న ముద్దుగుమ్మ తాప్సి. బాలీవుడ్‌లో మొదట లేడీ ఓరియంటెడ్ సినిమాలు మాత్రమే చేస్తూ వచ్చిన తాప్సి ఇప్పుడు హీరోలకు జోడీగా సినిమాలు చేస్తోంది. బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్‌తో కలిసి డుంకీ సినిమాలో నటించడం ద్వారా పాన్ ఇండియా స్థాయిలో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు మాత్రమే చేస్తూ, స్కిన్ షో కి కాస్త దూరంగా ఉంటున్న తాప్సి ముందు ముందు మరిన్ని మంచి హిందీ సినిమాలతో వస్తానంటోంది.

తాజాగా ఒక ఇంటర్వ్యూలో తాప్సి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సాధారణంగా పేదవాడిగా పుట్టడం నీ తప్పు కాదు, కానీ పేద వాడిగా చావడం నీ తప్పు అంటూ చాలా మంది ఆర్థిక సలహాలు ఇచ్చే వారు, పెద్ద వారు చెబుతూ ఉంటారు. కానీ తాప్సి మాత్రం తాను రిచ్‌గా చనిపోవాలని కోరుకోవడం లేదు. కానీ ఉన్నంత కాలం చాలా రిచ్‌గా ఉండాలని మాత్రం ఆమె కోరుకుంటుంది. అంటే తాను సంపాదించింది తన తర్వాత తరాలకు కాకుండా, తానే రిచ్ గా జీవితాన్ని అనుభవించాలని భావిస్తుంది. అందుకోసం ఆమె ఉన్నంత కాలం చాలా సంతోషంగా, సుఖంగా ఉండటం కోసం భారీగా ఖర్చు చేయాలని అనుకుంటుందట.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986